కరీంనగర్ వార్త
కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల
గురువారం 20, మార్చి 2025 | 16 పేజీలు

## ఆహార నాణ్యతపై విరివిగా తనిఖీలు నిర్వహించాలి



16లో.. కలెక్టర్ పమేలా సత్పతి



# రాష్ట్ర వార్షిక బడ్జెట్‌పై భిన్నాభిప్రాయాలు

2 లో..

**2025-26 బడ్జెట్ రూ.3,04,965 కోట్లు**
**రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లు**
**మూలధన వ్యయం రూ.36,504 కోట్లు**



**కరీంనగర్ బ్యూరో,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై వివిధ రాజకీయ పార్టీల నేతలు కీలక వ్యాఖ్యలు చేశారు.... ఈ బడ్జెట్ ఆశాజనకంగా లేదని చర్చ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కొనసాగుతుంది. అన్ని వర్గాల వారిని సంతృప్తి పరిచేలా రాష్ట్ర బడ్జెట్ లేదని విమర్శలు వినిపిస్తున్నాయి.తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా బుధవారం 202526 వార్షిక బడ్జెట్ ను ప్రవేశ పెట్టారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక మొదటి సారి పూర్తి స్థాయి బడ్జెట్ ను రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క అసెంబ్లీలో ప్రవేశ పెట్టారు. బడ్జెట్ లో 202526 సంవత్సరానికి మొత్తం వ్యయం 3,04,965 కోట్లు,అందులో రెవెన్యూ వ్యయం 2,26,982 కోట్లు కాగా మూలధన వ్యయం 36,504 కోట్లు.అదేవిధంగా బడ్జెట్ లో కేటాయింపుల విషయానికి వస్తే...



2 లో..

# వైభవంగా స్వామి వార్ల రథోత్సవం

## వేలాదిమంది తరలి వచ్చిన భక్తులు

**ధర్మపురి, ప్రభాతవార్త:** ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రధాన ఘట్టమైన శ్రీ స్వామి వార్ల రథోత్సవ కార్యక్రమాన్ని బుధవారం వైభవంగా నిర్వహించారు. ఉదయం వేళలో దేవాలయంలోని అన్ని ఆలయాల్లో అర్చకులు, వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభిషేకం హోమం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించగా వేలాదిమంది భక్తులు గోదావరి స్నానాలు ఆచరించిన అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం వేళలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి, శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ రామలింగేశ్వర స్వామి వార్ల ఉత్సవమూర్తులను పూలమాలలతో అలంకరించి పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయం ముందు ఏర్పాటుచేసిన రథాలపై స్వామివార్లను ఆసీనులను చేశారు.



16లో..

# ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు నిర్వహించాలి

**రేపటి నుంచి పరీక్షలు ప్రారంభం**
**ఎక్కడ మాస్ కాపీ జరగకుండా చూడాలి**
**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: ప్రశాంతంగా జిల్లాలో పదవ తరగతి పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత కలెక్టరేట్ లో 10వ తరగతి పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రేపటి నుంచి..

# రాష్ట్ర వార్షిక బడ్జెట్‌పై భిన్నాభిప్రాయాలు

**మొదటి పేజి తరువాయి..**

వ్యవసాయ శాఖ 24,439 కోట్లు కేటాయింపు, పశు సంవర్ధక శాఖకు 1,674 కోట్లు,పౌరసరఫరాల శాఖకు 5,734 కోట్లు,విద్యాశాఖకు 23,108 కోట్లు,మహిళా, శిశు సంక్షేమానికి 2,862 కోట్లు కేటాయించారు.. ఎస్సీ సంక్షేమానికి 40,232 కోట్లు,ఎస్టి సంక్షేమానికి 17,169 కోట్లు,బీసీ సంక్షేమానికి 11,405 కోట్లు, మైనారిటీ సంక్షేమానికి 3,591, ఐటీ శాఖకు 7,704,వైద్య ఆరోగ్యశాఖకు 12,393,విద్యుత్ శాఖకు 21,22,హెచ్ సిటి డెవలప్మెంట్ కి 150, ఎంఎ అండ్ యూడి శాఖకు 17,677,నీటి పారుదుల శాఖకు 23,373, రోడ్లు భవనాల శాఖకు 5,907 కోట్లు బడ్జెట్ లో కేటాయింపులు జరిగాయి..

పర్యాటకశాఖ కు 775,క్రీడా శాఖకు 465 కోట్లు, ఫారెస్ట్ స్టాండ్ ఎన్విరాన్మెంట్ 1,023,దేవాదాయశాఖ కు 190,హోంశాఖ కు 10,188 కోట్లు అత్యధికంగా ఎస్సి సంక్షేమం శాఖకు కేటాయింపు జరిగింది. వ్యవసాయ శాఖ 24,439, అత్యాల్పంగా దేవాదాయ శాఖ కి 190 కోట్ల కేటాయించారు. నీటిపారుదల శాఖ 23,373,విద్య శాఖ 23,108, విద్యుత్ శాఖ 21,221, ఎంఐయూడి శాఖకి 17,677, ఎస్టీ సంక్షేమ శాఖ 17,169,వైద్య ఆరోగ్య శాఖ 12,393,బీసీ సంక్షేమ శాఖ 11,405 కోట్లు బడ్జెట్ లో కేటాయించారు.. అయితే రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై వివిధ పార్టీల నేతలు, మేధావులు స్పందించారు.

**ప్రాధాన్యతా రంగాలను విస్మరించిన బడ్జెట్:**
**సిపిఎం జిల్లా కార్యదర్శి వాసుదేవ రెడ్డి**

202526 సంవత్సరానికి గాను రాష్ట్ర ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క బుధవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ప్రాధాన్యత రంగాలకు తగిన నిధుల కేటాయించలేదు. 3,04,965 కోట్ల బడ్జెట్ ప్రతిపాదిస్తే 2,26,982 కోట్లు రెవెన్యూ వ్యయంగా చూపెట్టారు. మూల ధన వ్యయంగా 36,504 కోట్లు ప్రతిపాదించారు. 6 గ్యారంటీలు అమలుపై నిధుల కేటాయింపులు అరకొరగా కేటాయించారు. ఇలా అయితే ఆరు గ్యారెంటీలు అమలు ఎలా సాధ్యమవుతుందా.. ఉత్పాదక రంగమైన వ్యవసాయ శాఖకు 24,439 కోట్లు ప్రతిపాదించి, వ్యవసాయం అనుబంధ శాఖలకు ఎంత మాత్రం ఈ బడ్జెట్ సరిపోదు. విద్యాశాఖకు కేవలం 23,108 కోట్లు కేటాయించారు,బడ్జెట్లో ఇది కేవలం 7.5శాతం మాత్రమే. ఎన్నికల మ్యానిఫెస్టోలో తాము అధికారంలోకి వస్తే విద్యకు 15 శాతం నిధులు బడ్జెట్లో కేటాయిస్తామని హామీ ఇచ్చారు కానీ ఆ హామీలన్నీ నీటి మూటలే. వైద్య ఆరోగ్య శాఖకు కేవలం 12,393 కోట్లు ఎలా సరిపోతాయని ప్రశ్నించారు. ఎన్నో ఆశలతో ఎదురుచూసిన కరీంనగర్ ఉమ్మడి జిల్లా ప్రజలకు ఈ బడ్జెట్ తీవ్ర నిరాశ కలిగించింది. బడ్జెట్ ను సవరించి ప్రాధాన్యతా రంగాలకు నిధులు పెంచాలి.

**కాంగ్రెస్ 6 గ్యారంటీలను పాతరేసింది:**
**బిజెపి జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి**

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో 6 గ్యారంటీల ను మరిచిపోయింది.నూరు రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామన్న మాటలను అటకెక్కించి,ఈ బడ్జెట్లో ఆరు గ్యారంటీలను పాతరేశారు. రాష్ట్ర ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ లో కాంగ్రెస్ సర్కార్ ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేసింది . 420 హామీల గురించి బడ్జెట్లో ఎక్కడ నిధులు కేటాయించలేదు. బడ్జెట్ తో ముఖ్యంగా మహిళలు , వృద్ధులు తీవ్ర నిరాశకు గురయ్యారు. ఆడపిల్లలకు కాంగ్రెస్ ప్రభుత్వం తీరని అన్యాయం చేసింది. కళ్యాణ లక్ష్మి ్మ కింద అందిస్తామన్న తులం బంగారం విషయాన్ని మరిచిపోయింది. 4,000 పింఛన్, మహిళలకు 2500 పథకాలకు ఈ బడ్జెట్ లో ఎటువంటి కేటాయింపులు చేయలేదు. నిరుద్యోగ భృతి, విద్యా భరోసా కార్డ్ ల ఊసే లేదు. ఉద్యోగుల పి.ఆర్.సి కి సంబంధించి ఏలాంటి ప్రకటన చేయలేదు. కాంగ్రెస్ సర్కార్ చెప్పేదొకటి చేసేది ఒకటని, అధికారంలోకి రావడానికి కోసం అడ్డగోలు హామీలు ఇచ్చి , నేడు ఆ విషయాలను మరిచిపోయింది. కాంగ్రెస్ ను ఎవరు విశ్వసించడం లేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాటలు నీటి మూటలాంటివి,అబద్దాలు, మోసపూరిత మాటలతో కాలం వెళ్లదీస్తున్నారు.

**బడ్జెట్ కేటాయింపులో విద్యారంగానికి అన్యాయం:**
**ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మణికంఠ రెడ్డి**

తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం 3,04,965 లక్షల కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టింది.అందులో విద్యారంగానికి కేవలం 23,108 కోట్లు మాత్రమే కేటాయించారని అంటే 7.5 శాతం నిధులు మాత్రమే విద్యకు కేటాయించింది.గత బడ్జెట్ కి ఈ బడ్జెట్ కి కేవలం వ్యత్యాసం 0.2 శాతం నిధులు మాత్రమే. కేవలం 1816కోట్లు మాత్రమే పెంచారని,ఇవి ఏ మేరకు విద్యారంగ అభివృద్ధికి సరిపోవు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో విద్యకు 15 శాతం నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. కానీ రెండవ బడ్జెట్ కేటాయింపులో కూడా ఆ హామీ మేరకు అయిన నిధులు కేటాయించకపోవడం సరికాదు. బడ్జెట్ ప్రసంగంలో ఉన్నత విద్య బలోపేతం ప్రభుత్వ యూనివర్సిటీల అభివృద్ధి ఊసే లేదు. ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలే 8000కోట్లు పెండింగ్ లో ఉన్నాయి, వాటి ఊసే లేదు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో విద్యార్థులకు ల్యాప్ టాప్ లు, విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటీలు ఇస్తామని చెప్పారు. వాటి గురించి బడ్జెట్ లో ప్రస్తావన లేదు. మండలానికి ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటుపై ప్రకటన దానికి నిధుల కేటాయింపు పై బడ్జెట్ లో మాట్లాడలేదు. బిఆర్ఎస్ పాలనలో విద్యారంగం నిర్వీర్యం అయిందని,నిధుల కేటాయింపు లేదని కాంగ్రెస్ ప్రజాపాలనలో విద్యాశాఖ రేవంత్ రెడ్డి వద్ద ఉంది, నిధులు అధికంగా విద్య శాఖకు వస్తాయని ఆశిస్తే కాంగ్రెస్ కూడా విద్యను నిర్వీర్యం చేసే విధంగా నిధుల కేటాయింపు చేసింది.వెంటనే బడ్జెట్ లో విద్యారంగానికి కేటాయించిన నిధులను సవరించి విద్యారంగానికి అధిక శాతం నిధులు కేటాయించేలా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి..

**సంక్షేమం,అభివృద్ధి రెండు కళ్ళుగా రాష్ట్ర బడ్జెట్:**
**సుడా ఛైర్మెన్ నరేందర్ రెడ్డి**

ఓవైపు సంక్షేమం,మరోవైపు అభివృద్ధి లక్ష ్యంగా రాష్ట్ర బడ్జెట్ ఉంది. బడుగు బలహీన వర్గాలకు బడ్జెట్లో పెద్దపీట కాంగ్రెస్ ప్రభుత్వం వేసింది.ఎస్సీ,ఎస్టీ, బీసీ సంక్షేమానికి గతంలో ఎప్పుడూ లేనివిధంగా 70 వేల కోట్లను కేటాయించాము. విద్య, వైద్య శాఖకు కూడా పెద్ద ఎత్తున నిధులు కేటాయించి,రైతాంగానికి సముచిత స్థానం కల్పించాము. ప్రతిపక్షాలకు విమర్శించడానికి అవకాశం లేకుండా బడ్జెట్ లో కేటాయింపుంలు ఉన్నాయి. వివిధ శాఖలకు కేటాయింపులను చూసి ప్రతిపక్షాలు ఓర్వలేక పోతున్నాయి.. గతంలో బిఆర్ఎస్ కేటాయింపులకు ప్రస్తుతం కాంగ్రెస్ ప్రజా పాలనలో కేటాయింపులకు సంక్షేమానికి చాలా వ్యత్యాసం ఉంది.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యాన్ ఫెస్టోలో భాగంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసేందుకు ఏకంగా రూ. 56,084 కోట్లు కేటాయించినట్లు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తెలిపారు..కానీ వివిధ రాజకీయ పార్టీల నేతలు,ప్రతిపక్షాలు మాత్రం ఈ ఆర్థిక సంవత్సరం బడ్జెట్ లో అన్ని రంగాలకు సముచిత స్థానం కల్పించలేదని చెబుతున్నారు.బడ్జెట్ కేటాయింపులను సవరించి, పునః సమీక్షించాలని డిమాండ్ చేస్తున్నారు...

**ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు బడ్జెట్ కేటాయింపులు:**

తెలంగాణ 20252026 వార్షిక బడ్జెట్ లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు కేటాయింపులు జరిగాయి..అందులో భాగంగా వరద కాలువకు రూ.299.16,శ్రీపాద ఎల్లంపల్లి రూ.349.66, కాళేశ్వరం రూ.2,685 కోట్ల నిధులు కేటాయించారు.అదేవిధంగా మానేరు ప్రాజెక్టకు రూ.1లక్ష, బొగ్గులవాగు (మంథని) రూ.34 లక్షలు,రామడుగు, గోదావరి బేసిన్ రూ.2.23 కోట్లు,శాతవాహన యూనివర్సిటీ వర్సిటీకి రూ.35 కోట్లు,స్పోర్ట్స్ స్కూల్ వరంగల్ – కరీంనగర్ రూ.41 కోట్లు,కరీంనగర్ స్మార్ట్ సిటీ రూ.179 కోట్లు బడ్జెట్ లో కేటాయించినట్లు సమాచారం. చిన్న కాళేశ్వరం, కరీంనగర్ మానేరు రివర్ ఫ్రంట్ ఎటువంటి నిధులు కేటాయించలేదు... కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యాన్ ఫెస్టోలో భాగంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసేందుకు ఏకంగా రూ. 56,084 కోట్లు కేటాయించినట్లు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తెలిపారు..కానీ వివిధ రాజకీయ పార్టీల నేతలు,ప్రతిపక్షాలు మాత్రం ఈ ఆర్థిక సంవత్సరం బడ్జెట్ లో అన్ని రంగాలకు సముచిత స్థానం కల్పించలేదని చెబుతున్నారు.బడ్జెట్ కేటాయింపులను సవరించి, పునః సమీక్షించాలని డిమాండ్ చేస్తున్నారు...

# వైభవంగా స్వామి వార్ల రథోత్సవం







**మొదటి పేజి తరువాయి..**

తదుపరి అర్చకులు వేద పండితులు బలిహరణం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అప్పటికే స్వామి వార్ల దర్శనం కోసం వేలాది మంది భక్తులు క్యూ లైన్ లో వేచి ఉండగా పూజల అనంతరం ఆలయం క్యూలైన్ల ద్వారా వెళ్తూ దర్శించుకున్నారు. భక్తుల దర్శనం అనంతరం రథాలపై ఉన్న స్వామివార్లను దేవాలయం నుండి ఊరేగింపుగా నంది విగ్రహం వరకు తీసుకువెళ్లగా , మార్గమధ్యన భక్తులు బుకా గులాలు చల్లుతూ మరోసారి దర్శించుకున్నారు. నంది విగ్రహం నుండి తిరిగి దేవాలయం వరకు ఊరేగింపుగా వచ్చిన అనంతరం చక్రతీర్థ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం నుండి వేలాది మందులు భక్తులు వివిధ ప్రాంతాల నుండి క్షేత్రానికి చేరుకోవడంతో క్షేత్రమంతా భక్తుల సందడితో నిండిపోయింది. సాయంత్రం నుండి రాత్రి వరకు నిర్వహించిన ఇట్టి కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక సీఐ రాం నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఎస్సైలు సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ చైర్మన్ జక్కు రవీందర్, ఆలయ ఈవో శ్రీనివాస్, దేవస్థానం పాలక మండలి సభ్యులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మతిభ్రమించి మాట్లాడుతున్న మిర్యాల రాజిరెడ్డి

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

బిఆర్ఎస్ ఎఎండిఆర్ యాక్ట్‌కు మద్దతు ఇవ్వలేదని, ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ మతిభ్రమించి మాట్లాడుతున్నాడని టిబిజికెఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి విమర్శించారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని టిబిజికెఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జనక్ ప్రసాద్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని హెచ్చరించారు. బొగ్గు బ్లాక్‌ల వేలానికి వ్యతిరేకంగా సమ్మె చేసింది బిఆర్ఎస్ పార్టీ అని అన్నారు. నైనెని బ్లాక్‌కు అన్ని అనుమతులు తీసుకొచ్చిందే బిఆర్ఎస్ పార్టీ అని అన్నారు. దేశంలో బొగ్గుగనుల ప్రైవేటీకరణకి కారణం కాంగ్రెస్ పార్టీ అని, దానికి వంత పాడిరది ఐఎన్‌టియుసి అని, కోల్ ఇండియాలో, సింగరేణిలో కార్మికుల సంఖ్యను తగ్గించింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. అబద్దాల పునాదులపై నిర్మాణం అయిందే కాంగ్రెస్ పార్టీ, ఐఎన్‌టియుసి యూనియన్ అని విమర్శించారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామ్మూర్తి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నూనె కొమురయ్య, ఉపాధ్యక్షులు వడ్డెపల్లి శంకర్, పింగలి సంపత్ రెడ్డి, చెల్పూరి సతీష్, పోలాడు శ్రీనివాస రావు, ఎం.రాజేశం, అన్వేష్ రెడ్డి, పొగాకు రమేష్, దూటశేషగిరి తదితరులున్నారు.

## అవగాహనతోనే సైబర్ నేరాల నియంత్రణ

**గోదావరిఖని టూటౌన్ సిఐ ప్రసాద్ రావు**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త : ప్రతీ ఒక్కరూ సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని, అవగాహనతోనే సైబర్ నేరాల నియంత్రించవచ్చని గోదావరిఖని టూటౌన్ సిఐ ప్రసాద్ రావు అన్నారు. గోదావరిఖని టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మైన్ ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్‌లో బుధవారం సిఐ ప్రసాద్ రావు ఆధ్వర్యంలో సైబర్ మోసాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక సాంకేతిక ప్రపంచంలో మ్యొబైల్, కంప్యూటర్ లాంటి ఎలక్ట్రానిక్ పరికరాల వాడకం ఎక్కువైపోయిందని, అన్నింటికి వాటిపైనే ఆధారపడి ఉండటంతో దీన్ని అదునుగా చేసుకొని సైబర్ నేరగాళ్లు విజృంభిస్తున్నారని, రోజుకో కొత్త తరహాలో సైబర్ నేరాలకు పాల్పడుతూ మోసాలుచేస్తున్నారని అన్నారు. ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930కు ఫోన్ చేయాలని సూచించారు. లోన్ యాప్స్, బెట్టింగ్ యాప్స్ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఉద్యోగులు, పోలీస్ స్టేషన్ సిబ్బంది రాసపల్లి రవికుమార్, రాజ్ కుమార్ రమేష్, ప్రదీప్ రెడ్డి పాల్గొన్నారు.

# వర్గీకరణ బిల్లును ఆమోదించినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు

## అంబేద్కర్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పూడూరి శోభన్

బీర్ పూర్ ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి పూడూరి శోభన్ ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదించిన తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 30 సంవత్సరాల ఎస్సీ వర్గీకరణ పోరాటాలకు ఫలితంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో 2025 ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బిల్లు సహకరించిన ప్రతిపక్ష పార్టీలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని జస్టిస్ రమేష్ అత్తర్ ఏకసభ్య కమిషన్ నివేదికను ఆమోదించిన ప్రభుత్వం ఎస్సీ 59 కులాలను మూడు గ్రూపులుగా వర్గీకరణ చేసి అసెంబ్లీలో బిల్లు తేవడం దానికి చట్టబద్ధత కల్పించడం ఉద్యమ కాలంలో మరణించిన మాదిగ అమరవీరుల కుటుంబ సభ్యులకు ఇందిరమ్మ ఇళ్లలో రాజీవ్ యువ వికాస్ లో మొదటి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం అభినందనీయమని పూడూరి శోభన్ అన్నారు. ఇక రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉద్యోగాల నియామకాలతో పాటు అన్ని రంగాల్లో వర్గీకరణ అమలు జరుగుతుందన్నారు. వర్గీకరణ పోరాటంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ కృషి భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమని ఎమ్మార్పీఎస్ మొదటి తరం ఉద్యమ నాయకులతో పాటు ప్రస్తుత నాయకులకు ఎస్సీ వర్గాలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీర్పూర్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సుద్దాల తిరుపతి మాదిగ గ్రామ శాఖ అధ్యక్షుడు గోడిసెల మురళి మాదిగ పూడూరి నర్సయ్య మాదిగ రాజేశం మాదిగ గంగా రవి మాదిగ పూడూరి లక్ష్మణ్ సుధాకర్ రాజేశం మారంపల్లి గంగాధర్ ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## ప్రేమ వేధింపులు తాళలేక బాలిక ఆత్మహత్య

### చికిత్స పొందుతూ బుధవారం మృతి

పెగడపల్లి, ప్రభాతవార్త:

మండలంలోని రామబద్రునుపల్లి గ్రామానికి చెందిన మైనర్ బాలికను ఇద్దరు వ్యక్తులు ప్రేమ పేరుతో వేధించగా అట్టి వేధింపులు తాళలేక ఆత్మహత్య చేసుకుంది. పెగడపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని రామ్ భద్రుని పల్లి గ్రామానికి చెందిన మైనర్ బాలిక మండల కేంద్రంలో ఇంటర్ ఫస్టియర్ చదువుతుంది. అదే గ్రామానికి చెందిన బాస రాము, రంగదాముని పల్లి గ్రామానికి చెందిన మైనర్ బాలుడు ప్రేమ పేరుతో మైనర్ బాలికను వేధించగా, ప్రేమించకపోతే పరువు తీస్తామని, భయభ్రాంతులు గురిచేయడంతో అట్టి వేధింపులు తట్టుకోలేక మైనర్ బాలిక జీవితంపై విరక్తి చెంది ఈనెల 15న పురుగుల మందు తాగగా బాలిక కుటుంబ సభ్యులు గమనించి చికిత్స నిమిత్తం జగిత్యాల ఆస్పత్రికి తరలించగా , మెరుగైన వైద్య చికిత్స కోసం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. మైనర్ బాలిక చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు ఎస్సై సిహెచ్ రవికిరణ్ తెలిపారు. మైనర్ బాలిక తల్లి ఫిర్యాదు మేరకు ఫోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## పురుగుల మందు తాగి వృద్ధుని ఆత్మహత్య

మేడిపల్లి, ప్రభాతవార్త:

ఆరోగ్య కారణాలతో జీవితాంతం పై విరక్తి చెందిన ఓ వృద్ధుడు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరాల ప్రకారం మేడిపల్లి మండలం కట్లకుంట గ్రామానికి చెందిన వృద్ధుడు గడ్డం బుచ్చిరెడ్డి (93) అను వృద్ధునికి గత కొంతకాలం క్రితం హైడ్రోసిల్ ఆపరేషన్ అవ్వగా, వాటి నొప్పులు తగ్గకపోవడంతో పాటు గత రెండు సంవత్సరాల క్రితం మృతుడి భార్య కూడా చనిపోవడంతో మానసికంగా బాధపడుతున్నాడు. దీంతో జీవితం పై విరక్తి ఇచ్చింది ఇంట్లోనే పురుగుల మందు తాగగా గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మధ్యాహ్నం 3 గంటల సమయంలో చనిపోయాడు. మృతుడికి ఒక కొడుకు ఒక కూతురు ఉన్నారు. మృతుడి కొడుకు గడ్డం గంగారెడ్డి ఫిర్యాదు మేరకు ఎస్సై జి. శ్యాంరాజ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.

## పేకాట రాయుళ్ల అరెస్ట్

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :

ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని మేడిపల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు ఇబ్రహీంపట్నం ఎస్సై అనిల్ తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించి పట్టుకున్నారు. మేడిపల్లి గ్రామ శివారులోని చెరువు కట్ట సమీపంలో పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకోగా, ఇద్దరు వ్యక్తులు పరారీలో ఉన్నారు. మొత్తంగా ఏడుగురు వ్యక్తుల పైన కేసు నమోదు చేసి, పేకాట ఆడుతున్న వారి వద్ద నుంచి మూడు సెల్ ఫోన్లు, రెండు సెట్ల ప్లేయింగ్ కార్డ్సు, 12,500/ నగదు సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు. ఎస్సై అనిల్ తో పాటు సిబ్బంది చైతన్య, అనిల్, సాదు నాయక్ ఉన్నారు.

## ఉరి వేసుకుని యువతి ఆత్మహత్య

ధర్మపురి ప్రభాతవార్త:

ధర్మపురి మండలం, దమ్మన్నపేట్ గ్రామానికి చెందిన తోడేటి మహేశ్వరి (17) బుధవారం వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలు బంధువులు తెలిపిన ప్రకారం ఇలా ఉన్నాయి .. ధర్మపురిలో బుధవారం నిర్వహించే బ్రహ్మోత్సవాల కార్యక్రమానికి తనను తీసుకువెళ్లాలని మహేశ్వరి తన తండ్రి రాజమల్లును కోరగా , తనుకు పని ఉందని, తాటికల్లు గీయడానికి వెళ్లాలని కూతురుకు బదిలిచ్చాడు. తను వచ్చిన తర్వాత తీసుకెళ్తానని, తను రావడం ఆలస్యమైతే తమ కుటుంబ సభ్యులతో కలిసి వెళ్ళమని బదిలిచ్చి బయటకు వెళ్ళాడు. అందుకు మనస్తాపం చెందిన మహేశ్వరి తన తండ్రి బయటికి వెళ్లిన తర్వాత ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది .మహేశ్వరి మృతి పట్ల కుటుంబ సభ్యులు శోకసముద్రంలో మునిగిపోయారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు నిర్వహిస్తున్నారు.

## రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

### వ్యక్తులపై కేసు నమోదు

ముస్తాబాద్ మార్చ్ 19 ప్రభాతవార్త రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం రామ లక్ష్మణ పల్లి గ్రామంలో ఉదయం 8 సమయంలో గ్రామ శివారు నుండి అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న 2 ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని ముస్తాబాద్ పట్టణానికి చెందిన బోలెం గణేష్ అను వ్యక్తిని రిమాండ్ తరలించగా మరొక వ్యక్తి టాక్టర్ డ్రైవర్ పోలీసు వాహనంను చుండగానే ట్రాక్టర్ వదలి పెట్టి పారిపోయినాడని ట్రాక్టర్ యజమాని పై ఇద్దరు డ్రైవర్ల మద కేసు నమోదు చేసామని ఎస్సై సిహెచ్ గణేష్ తెలిపినారు.

## అంబరాన్నంటిన రవీంద్ర ప్లే స్కూల్ దర్పణ్ 2కె25 సంబరాలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణంలోని పురాణిపేట రవీంద్ర ప్లే స్కూల్ లో ఘనంగా రవీంద్ర దర్పణ్ 2కె25 పేరిట 12వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల నిర్వాహకులు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులకు కనువిందు చేసాయి. దశావతారం, శివ తాండవం మరియు చిన్నారుల భరతనాట్యం, లతో పాటు విద్యార్థుల తల్లులు చేసిన నృత్యాలు, నర్సరీ పిల్లలు అమ్మ పాట పైన వారి తల్లులతో చేసిన నృత్యాలు అలరించాయి. ఈ ఆధునిక యుగంలో తల్లిదండ్రులు ఇద్దరు ఉద్యోగానికి అంకితమై పిల్లలను అయాలకు అప్పజెపుతూ వుంటే పిల్లలు పడుతున్న బాధలను వివరిస్తూ చేసిన నాటిక పోషకులను మంత్రముగ్ధులను చేసింది. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు సుమన్ రావు, ట్రస్మా జిల్లా అధ్యక్షులు మరియు పాఠశాల డైరెక్టర్ బి. శ్రీధర్ రావు రజిత, హరిచరణ్ రావు, మోనిక హరి చరణ్ రావు, కిషన్, రాజు లతో పాటు పోషకులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి రథోత్సవంలో పాల్గొన్న కల్వకుంట్ల విద్యాసాగర్ రావు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ చల్ గల్ గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి రథోత్సవము కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు సరోజన జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంతా సురేష్ వారి వెంట టి వి సత్యం టి వి సూర్యం పి ఎ సి ఎస్ చైర్మన్ మహిపాల్ రెడ్డి పట్టణ అధ్యక్షుడు గట్టు సతీష్ మాజీ ఎ ఎం సి చైర్మన్ శీలం ప్రియాంక ప్రవీణ్ రూరల్ అర్బన్ మండల అధ్యక్షులు ఆనంద రావు తుమ్మ గంగాధర్ మాజీ సర్పంచ్ ఎల్ల గంగనర్సు రాజన్న మాజీ జడ్పీటీసీ మహేష్ మాజీ ఉప సర్పంచ్ నలువాల పద్మ తిరుపతి సీనియర్ నాయకులు వెంకటేశ్వర్ రావు ఆనంద్ రావు దామోదర్ రావు కాంగ్రెస్ పార్టీ రూరల్ మండల అధ్యక్షులు జున్ను రాజేందర్ గ్రామ శాఖ అధ్యక్షులు పూదరి శ్రీనివాస్ చెట్లపెల్లి మోహన్ రెడ్డి బాలే చందు యాల్ల మహేష్ పెండెం శ్రీనివాస్ చిట్యాల గంగారాజం పడాల సురేష్ కోరుకంటి రాము బొల్లారపు గంగాధర్ కోరుట్ల గంగాధర్ గంగశేఖర్ దర్శన్ అనురాధ పల్ల దిలీప్ కొప్పు మహేష్ ప్రతాప్ గడ్డం గంగారెడ్డి చెట్లపెల్లి సత్తన్న నలువాల సురేష్ తదితరులు ఉన్నారు

## పదవ తరగతి విద్యార్థులకు ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పిస్తున్న మాజీ సర్పంచ్

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త జగిత్యాల మండలం రూరల్ గ్రామం మాజీ సర్పంచ్ సంధ్యారాణి శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం నుండి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ఉన్నందున జెడ్ పి హెచ్ ఎస్ పోరండ్ల పాఠశాలలో విద్యార్థుల హాల్ టికెట్లు పెన్నులకు సరస్వతి పూజ నిర్వహించి వారికి అందించారు ఆడపిల్లల కొరకు పరీక్ష సెంటర్ వరకు ఉచిత ఆటో రవాణా సౌకర్యం కల్పించారు ఈ రవాణా సౌకర్యాన్ని ప్రత్యేకంగా ఐదు సంవత్సరాలు నుండి విద్యార్థినీలకు వారు కల్పించడం జరుగుతుంది పిల్లలకి ఎలాంటి ఆందోళన లేకుండా పరీక్షలు రాసి అత్యధిక మార్పులతో ఉత్తీర్ణత పొందాలని ప్రత్యేకంగా ఆడపిల్లల ఉత్తీర్ణశాతం కొరకు చొరవ తీసుకుంటున్నారు అలాగే 510 మార్కుల కంటే ఎక్కువ వచ్చిన వారికి 5116 రూపాయలు ఇస్తానని గ్రామ సర్పంచ్ తెలిపారు ఎవరు కూడా ఎలాంటి ఆందోళన చెందకుండా బాగా చదువుకొని పరీక్షలు బాగా రాసి మీ తల్లిదండ్రుల పేరు ఉపాధ్యాయులపేరు అలాగే గ్రామాన్ని పేరు ముందంజలో ఉంచాలని వారు కోరడం జరిగింది

## రామగుండం లయన్స్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

గోదావరిఖని, ప్రభాతవార్త:



2025-26 సంవత్సరానికి గాను రామగుండం లయన్స్ క్లబ్ నూతన కమిటీని ఎన్నికైంది. పూర్వ అధ్యక్షురాలు టి. విజయలక్ష్మి గోపాల రావు అధ్యక్షతన, పిడిజి ముద్దసాని ప్రమోద్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులుగా వడ్లకొండ ఎల్లప్ప, కార్యదర్శిగా ముడతనపల్లి సారయ్య, కోశాధికారిగా ఎం. రాజేందర్ కుమార్చ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా జోన్ చైర్మన్‌గా పి. మల్లికార్జున్, రీజినల్ చైర్మన్‌గా కె. రాజేందర్, జిఎంటి కో ఆర్డినేటర్‌గా బంక రామస్వామిలను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో జోన్ చైర్మన్ రాజేందర్, మల్లికార్జున్, ఎల్లప్ప, గోవర్ధన్ రెడ్డి, మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ రామస్వామి, పలువురు పూర్వ అధ్యక్షులు పాల్గొన్నారు.

## భూ అక్రమ పట్టాలో తాసిల్దార్‌తో పాటు ముగ్గురిపై కేసు నమోదు

చందుర్తి మార్చి 19 ప్రభాతవార్త:

చందుర్తి మండలం మల్యాల గ్రామానికి చెందిన దొంగరి వెంకట రాములుకు చెందిన 73 సర్వే నెంబరు గల రెండు ఎకరాల ఎనిమిది గంటల భూమిని, అలాగే దొంగరి శంకర్ చెందిన 73వ సర్వే నెంబరు గల రెండు ఎకరాల ఏడు గుంటల భూమిని కలుపుకొని 4 ఎకరాల 15 గుంటలను ఇదే గ్రామానికి చెందిన ఈర్లపల్లి రాములు అలియాస్ చిన్న రాములు అక్రమంగా పట్టా చేసుకున్నాడు, అక్రమ పట్టా చేసుకున్న రాములతో పాటు సహకరించిన అప్పటి తహసిల్దార్ రాజగోపాలరావు వీఆర్వో రాజేశంపై కేసు నమోదు చేసినట్లు చందుర్తి ఎస్సై అంజయ్య తెలిపారు అక్రమ పట్టాచేసుకున్న ఈర్లపల్లి రాములు ను అదుపులోకి తీసుకోగా తాసిల్దార్ రాజగోపాల్ రావు విఆర్వో రాజేశం త్వరలోనే అదుపులోకి తీసుకుంటామని తెలిపారు

## మనుమయ సంఘం తాజా మాజీ అధ్యక్షుడి మిస్సింగ్

మెట్‌పల్లి, ప్రభాతవార్త:

మెట్ పల్లి విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం తాజా మాజీ అధ్యక్షుడు పులిమామిడి చంద్రయ్య బుధవారం నుంచి కనబడటం లేదని అతని కుమారుడు సాయికుమార్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ కిరణ్ కుమార్ తెలిపారు. వివరాల్లోకి వెళితే.. చంద్రయ్య బుధవారం రోజున ఉదయం 4 గం.ల సమయములో ఇంటి నుండి ఎవరికి చెప్పకుండా తన ద్విచక్ర వాహనంపై భయటకు వెళ్లి.. సెల్ ఫోన్ ఇంట్లోనే పెట్టి వెళ్లడంతో బంధువుల ఇళ్లలో ఆచూకీ కోసం వెతికినా దొరకకపోవడంతో.. పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా.. విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం ఎన్నికల నిర్వహ ణకు.. బుధవారం నాడు మాత్రమే నామినేషన్ లు దాఖలు చేయడానికి అవకాశం ఉందని, చంద్రయ్య అధ్యక్ష పదవికి నామినేషన్ వేయడానికి గత రెండు రోజులుగా కుల సంఘ సభ్యులను కలిసాడని, నామినేషన్లు వేసేరోజు మాత్రం కనబడకపోవడం వెనుక ఆంతర్యం.. చంద్రయ్య దొరికితే వివరాలు తెలుస్తాయి అని కుటుంబ సభ్యులు అంటున్నారు.

# పట్టణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు కృషి

**అమృత 2.0 లో భాగంగా రూ.41.50 కోట్ల నిధుల మంజూరు...**
**శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ద్వారా తాళ్లచెరువు నింపేందుకు కృషి...**
**కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**



**కోరుట్ల, ప్రభాతవార్త** పట్టణంలో రోజురోజుకు పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్తంగా అమృత్ 2.0 లో భాగంగా కోరుట్ల మున్సిపాలిటీకి రూ. 41. 50 కోట్లు మంజూరి కావడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు. కోరుట్ల పట్టణ విలీన గ్రామమైన ఎకిన్ పూర్ పట్టణ శివారులో గల శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ పైపులైన్ ద్వారా తాళ్లచెరువు లో నీళ్ళు నింపడం కోసం ఆర్డీవో మున్సిపల్ కమిషనర్ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారు లతో జువ్వాడి కలిసి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు పూర్తి కావస్తుందని అందులో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాబోయే ఎండాకాలన్నీ దృష్టిలో ఉంచుకొని ప్రజల దాహత్తిని తీర్చడం కోసం అమృత్ 2.0 లో భాగంగా కోట్ల రూపాయల నీరు మంజూరు చేయడం జరిగిందన్నారు. శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ ద్వారా తాళ్లచెరువును నింపడం కోసం రెవెన్యూ అధికారులు ఇరిగేషన్ అధికారులతో కలిసి సందర్శించడం జరిగిందని ఇందులో భాగంగా భూములు కోల్పోతున్న రైతులకు ఏమైనా నష్టం జరిగితే ప్రభుత్వం ద్వారా అందజేసేలా కృషి చేస్తానని, రైతులు సహకరించాలని కోరారు. రాబోయే వేసవి ని దృష్టిలో ఉంచుకొని కోరుట్ల పట్టణంలో గల 33 వార్డులకు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ప్రత్యేక నిధుల ద్వారా 33 బోర్లు మంజూరు చేయడం జరిగిందని వాటిని త్వరలోనే వేసేలా కృషి చేస్తామన్నారు. తాళ్లచెరువు, కంచేరకుంట, మద్దుల చెరువు లలో త్వరలోనే పూడిక తీయడం జరుగుతుందన్నారు. అనంతరం ఆర్డీవో జీవాకర్ రెడ్డి మాట్లాడుతూ అమృత్ 2.0 లో భాగంగా చేపట్టబోయే పైపుల నిర్మాణం ద్వారా భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం అందేలా చూస్తామని, అంతే కాకుండా రైతులతో సమావేశం ఏర్పాటు చేసి త్వరలోనే పనులు ప్రారంభించేలా కృషి చేస్తామన్నారు. అనంతరం కమిషనర్ రామకృష్ణ మాట్లాడుతూ రాబోయే ఎండాకాలం దృష్టిలో ఉంచుకొని కోరుట్ల పట్టణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు అమృత్ 2.0 లో భాగంగా ప్రభుత్వం ద్వారా 41.50 కోట్ల నిధులు మంజూరు కావడం జరిగిందని, ఇట్టి నిధుల ద్వారా శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు ద్వారా తాళ్లచెరువును నింపి తద్వారా ఫిల్టర్ బెడ్ ద్వారా పట్టణ ప్రజలకు మంచినీరు అందేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈ ఏఈ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ డిఈ, ఏఈ, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజాం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎంఏ నయీమ్, నాయకులు అన్నం అనిల్, మచ్చ కవిత, మ్యాకల నర్సయ్య, ఎంబేరి సత్యనారాయణ, పుప్పాల ప్రభాకర్,శీలం వేణుగోపాల్, సంగ లింగం, జిందం లక్ష్మీ నారాయణ, మోర్తాడ్ లక్ష్మీనారాయణ, సోగ్రాభి, సదుల వెంకటస్వామి, చిట్యాల లక్ష్మీ నారాయణ, రియాజ్, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## త్యాగాలకు ప్రతీక రంజాన్ మాసం

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**



త్యాగాలకు ప్రతీక రంజాన్ మాసం అని, ప్రతి ఒక్క ముస్లిం సోదరులు సోదర భావంతో ముందుకు సాగాలని రేనే హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ బంగారు స్వామి,ప్రముఖ వైద్యులు డాక్టర్ అనూప్ రావు, స్వీతి అనూప్, ఐఎంఏ అధ్యక్షుడు రేగొండ రాజేష్, వైద్యులు కటుకం జగదీశ్వర్, కేశవ అన్వేష్ లు అన్నారు. కోరుట్ల నర్సింగ్ హోమ్ రేనే హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవితాన్ని, జీవిత గమనాన్ని పవిత్రంగా మార్చి మనసుకు ప్రశాంతతను ఇచ్చేదే రంజాన్ మాసమన్నారు. మనసులోనే స్వర్గం అనుభూతిని కలిగించేది ఈ నెల అందుకే ఈ నెలలో అల్లాహ్కొంచి నట్లుమంచి పనులు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఎఐఎంఐఎం పార్టీ అధ్యక్షుడు ఎండి రఫీ, సీనియర్ నాయకులు అన్నం అనిల్,కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు నయీమ్, ఆర్ అక్బర్,మజ్లిస్ సభ్యుల కార్యదర్శి వాజిద్ రహీం హఫీజ్ సమీర్ హాజీ సల్మాన్ షెహబాజ్ ఖాజా ఇమ్రాన్ నిజాం నహిద్ మజార్, మాజీ కౌన్సిలర్లు నాయకులు, కార్యకర్తలు, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## శాసనసభను తప్పుదోవ పట్టించడం సరికాదు : జువ్వడి కృష్ణారావు

**కోరుట్ల, ప్రభాతవార్త**



కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కి నియోజకవర్గ ౦ పై ఏమాత్రం అవగాహన లేదని, శాసనసభను తప్పుదోవ పట్టించడం సరికాదని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ నిన్న శాసనసభలో మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గం మల్లాపూర్ మండలంలోని మొగిలిపేట గ్రామంలో రైతులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారని శాసనసభలో మాట్లాడి సభను తప్పుదోవ పట్టించా రన్నారు. పోలీసులు రైతులను ఎవరిని పోలీసులు అరెస్టు చేయలేదని అరెస్టు చేస్తే వారి పేర్లు బయటపెట్టాల్సిందిగా ఎమ్మెల్యేను నిలదీశారు. కోరుట్ల నియోజకవర్గం లోని మల్లాపూర్ మండలం రేగుంట పెద్దవాగు కు మాటు విషయంలో కూడ ఎమ్మెల్యే సభను తప్పుదోవ పట్టిస్తున్నారని, జనవరి 22న కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వడి నరసింగ రావు భారీ చిన్న తరహా నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి రేగుంట మాటు కాలువ పునరుద్ధరణ కోసం సంబంధిత ఇరిగేషన్ అధికారులతో అంచనాలు వేయించి మంజురి కోసం ఇచ్చాడని అది మంజూరి దశలో ఉందని ఈ విషయాన్ని తెలుసుకున్న సంజయ్ దీన్ని అసెంబ్లీలో ప్రస్తావించడం ద్వారా తాను మాటు కాలువ నిర్మాణానికి నిధులు తీసుకొస్తున్న అని ప్రచారం చేసుకునే దుర్బుద్ధి దాగి ఉందన్నారు. ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క రుణమాఫీ పై చేసిన ప్రకటన ను ఎమ్మెల్యే సంజయ్ వక్రీకరించి మాట్లాడా రన్నారు. కోరుట్ల ప్రాంతంలో గతంలో ప్రభుత్వం ప్రైవేట్ భాగస్వామ్యంలో తిరుమల ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేస్తే ఆ కళాశాలను హైదరాబాద్ కు తరలించి కోటాను కోట్ల డబ్బు సంపాదించుకున్నారని విమర్శించారు. తండ్రి కొడుకులు కోరుట్ల నియోజకవర్గంలో 15 సంవత్సరాలుగా అధికారం చాలా ఇస్తూ చేసిన అభివృద్ధి ఏమి లేదని ఎద్దేవా చేశారు.

## పురుగుల మందు తాగి వృద్ధుని ఆత్మహత్య

**మేడిపల్లి, ప్రభాతవార్త**

ఆరోగ్య కారణాలతో జీవితాంతం పై విరక్తి చెందిన ఓ వృద్ధుడు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరాల ప్రకారం మేడిపల్లి మండలం కట్లకుంట గ్రామానికి చెందిన వృద్ధుడు గడ్డం బుచ్చిరెడ్డి (93) అను వృద్ధునికి గత కొంతకాలం క్రితం హైడ్రోసిల్ ఆపరేషన్ అవ్వగా, వాటి నొప్పులు తగ్గకపోవడంతో పాటు గత రెండు సంవత్సరాల క్రితం మృతుడి భార్య కూడా చనిపోవడంతో మానసికంగా బాధపడుతున్నాడు. దీంతో జీవితం పై విరక్తి ఇచ్చింది ఇంట్లోనే పురుగుల మందు తాగగా గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మధ్యాహ్నం 3 గంటల సమయంలో చనిపోయాడు. మృతుడికి ఒక కొడుకు ఒక కూతురు ఉన్నారు. మృతుడి కొడుకు గడ్డం గంగారెడ్డి ఫిర్యాదు మేరకు ఎస్సై జి. శ్యాంరాజ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.

## ఎరువుల గోదాముల తనిఖీ

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త** కోరుట్ల మండలం లోని మాదాపూర్, చిన్న మెట్పల్లి, పైడిమడుగు గ్రామాల్లోన్ని సహకార సంఘాల ఎరువుల గోదాములను జిల్లా వ్యవసాయ అధికారి మొదట తనిఖీ చేసి అన్ని రిజిస్టర్లు, స్టాక్ బోర్డు ల యాజమాన్యం గురించి కనుకున్నారు. మాదాపూర్ గ్రామం లోని ఆయిల్ పామ్, పంట క్షేత్రాలను సందర్శించి రైతులకు వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తలు తెలిపారు. ఆసక్తి కలిగిన రైతులు తప్పని సరిగా ఆయిల్ పామ్ పంటను పండించాలని కోరారు. ఈ పంట సాగుకు ప్రభుత్వం ద్వారా వచ్చే రాయితీ గురించి రైతులకు తెలిపారు.ప్రస్తుతం వరి పంట లో తీసుకోవలసిన జాగ్రత్తలు, కోరుట్ల మండలం లో ఉన్న పంటల పరిస్థితులని రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి గారితో పాటు సహాయ వ్యవసాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారి, సింగిల్ విండో ప్రెసిడెంట్ లు ఆదిరెడ్డి, జగన్మోహన్ రావు, గ్రామాల రైతులు పాల్గొన్నారు



## ఓలంపియాడ్ లో సత్తా చాటిన సిద్దార్థ స్కూల్ విద్యార్థులు



**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త** శ్రీనివాస రామానూజ అబ్దుల్ కలాం ఓలంపియాడులోసిద్దార్థ విద్యా సంస్థల విద్యార్థులు సత్తా చాటారు. రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి ర్యాంకులు మొన్న జరిగిన జాతీయ శ్రీనివాస రామానుజ ఒలింపియాడ్ ప్రతిభ పరీక్షలో రాష్ట్ర స్థాయి రెండవ ర్యాంక్ సాధించిన అల్లే సాత్విక, జిల్లా స్థాయి మొదటి ర్యాంక్ మిట్టపల్లి మనుశ్రీ జిల్లా స్థాయి రెండో ర్యాంక్ అంకం వర్ధిని ఎనిమిది మంది విద్యార్థులకు జిల్లా స్థాయి ర్యాంకులు వర్ష, హర్షిత, వర్షిత్, జ్యోష్న, చరణ్య, ప్రణతి మరియు లాస్య వీరందరికి రాష్ట్ర స్థాయిలో పోటీ పరీక్ష లో సత్తా చాటడం గర్వకారణమని పాఠశాల కరెస్పాండెంట్ ఎక్కల్ దేవి బాలాజీ దామోదర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంతటి ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి మరియు జిల్లా స్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులందరికి శుభాకాంక్షలు తెలుపుతున్నామని, మున్ముందు మీరు మరెన్నో విజయాలు సాధిస్తూ విద్యా సంస్థకు, తల్లితండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు రమ కమలదర్,గ్లోబల్ స్కూల్ ప్రిన్సిపాల్ వినోద నాగరాజు, జగదీశ్వర్, శేఖర్ లు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## సువర్ణ పుష్పార్చన

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**

కోరుట్ల పట్టణ ఆదర్శనగర్ లో గల శ్రీ అష్టలక్ష్మి ్మ సహిత శ్రీ లక్ష్మీ ్మనారాయణ స్వామి దేవాలయంలో షోడశ (17) వార్షికోత్సవం సందర్భంగా బుధవారం శ్రీఅష్టలక్ష్మి ్మ సహిత శ్రీమన్నారాయణ స్వామి దేవాలయ మండపంలో సువర్ణ పుష్పార్చన కార్యక్రమం యజ్ఞాచార్యులు సముద్రాల శ్రీరామాచార్యుల వైదిక నిర్వహణలో నిర్వహించారు. ఉదయం ఆలయలో సుప్రభాత సేవ, నిత్యారాదన, శాత్తుముత్తై శాంతి పాఠం, చతుస్థానార్చన, నిత్య హవనం, పంచసూక్తవనం, పూర్ణాహుతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యజ్ఞాచార్యులు సముద్రాల శ్రీరామాచార్యులు శ్రీకాంతాచార్యులు బాలాజీ స్వామి వరుణ్ వాసుదేవాచార్యులు రమణాచార్యులు ఆలయ అర్చకులు ఇందుర్తి మధుసూదనాచారి శ్రీపెరంబదూరి శ్రీనివాసాచార్యులు మగ్రిపల్లి రంగాచార్యులు ఆలయ నిర్వహకులు బూరుగు రామస్వామి గౌడ్ సుభద్ర దంపతులు బూరుగు తిరుమల్ గాయత్రీ దంపతులు ఎలిశెట్టి భూమారెడ్డి ముత్యాల గంగాధర్ ఉప్పులూరి రాఘవులు పదాల వెంకటేశ్వరరావు చిలుక గంగాధర్ పరిసర గ్రామాల ప్రజలు కాలనీ వాసులు భక్తులు మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు

# పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**పరీక్ష కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించాలి**
**జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





జిల్లాలో పదవతరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్. పేర్కొన్నారుబుధవారం రోజున కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా విద్య అధికారి, చీఫ్ సూపర్డెంట్ వెహికల్ ఇంచార్జ్, సిట్టింగ్ స్క్వాడ్, ప్రిన్సిపల్‌లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పదవ తరగతి పరీక్షలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా సజావుగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో మొత్తం 67,పరీక్ష కేంద్రాలలో 11,865 మంది విద్యార్థులు బ్యాక్ లాగ్ విద్యార్థులు 285 మంది పరీక్షలు రాయనున్నారని తెలిపారు. పదవ తరగతి పరీక్షలు మార్చి 21,వ తేదీ నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకు జరగనున్నాయని అన్నారు. అన్ని పరీక్షలను ఉదయం 9 గంటల 30 నిమిషాల నుండి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్ష, జవాబు పత్రాల తరలింపు సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అలాగే స్ట్రాంగ్ రూమ్ ల వద్ద తగిన భద్రతను ఏర్పాటు చేయాలన్నారు. సీసీ టీవీ కెమెరాల నిఘాలో పరీక్షలను జరుగుతాయని అన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ వస్తువులు మొబైల్ ఫోన్స్ స్మార్ట్ వాచ్లు అనుమతి లేదని అన్నారు. ఎటువంటి మాస్ కాపీయింగ్ కు తావు లేకుండా పరీక్షలను పారదర్శకంగా నిర్వహిం చాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల దగ్గర పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు ఉంటుందని పరీక్ష జరుగుతున్నంతసేపు పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాలలో జిరాక్స్ కేంద్రాలను మూసి ఉంచే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలు ఉంటుందని తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రంలో త్రాగునీరు టాయిలెట్స్ వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని. అన్ని పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో , జిల్లా విద్య అధికారి రాము, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ ల పంపిణీ

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని సంద్రాలపల్లి గ్రామంలో గల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల పదవ తరగతి పరీక్ష రాయబోయే విద్యార్థులకు కొడిమ్యాల మండల బిజెపి పార్టీ అధ్యక్షులు బండ నరసింహారెడ్డి, సీనియర్ బిజెపి నాయకులు మాజీ అధ్యక్షులు రేకులపల్లి రవీందర్ రెడ్డి లు బుధవారం రోజున విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల సమయంలో ధైర్యంగా ఉండాలని, శ్రద్ధగా పరీక్షలు రాసి 100!! ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహేందర్, సాయి, అనిల్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం

జగిత్యాల వార్త అర్బన్:



జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ ప్రాంతంలో ఎనిమిది సంవత్సరాల క్రితం ప్రతిష్టించిన, గోవింద మాంబ సమేత శ్రీమద్విరాట్ జగద్గురు పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి, శ్రీ గాయత్రి విశ్వకర్మ దేవాలయం లో షష్టమ సంవత్సర వార్షికోత్సవాల్లో భాగంగా, శ్రీ గోవింద మాంబ సమేత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం మహా వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పోతులూరి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి 8వ తరం వారసులు శ్రీ వీరభద్ర స్వామి, లక్ష్మి భ్రమరాంబిక,దంపతులు ముఖ్య అతిథు లుగా విచ్చేసి కళ్యాణం జరిపించారు. అరవింద్ నగర్ లోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం నుండి ఎదురుకోళ్ల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వందలాదిమంది మాత లు కోలాటాలు,వేస్తూ, నృత్యాలు చేస్తూ, ఉత్సవమూర్తులను ఆలయంలో ప్రత్యేకంగా అలంకరించిన వేదికపైకి చేర్చారు. ఆలయ ప్రధాన అర్చకులు ఎదులాపురం సదాశివ ఆచార్యులు, కళ్యాణ కార్యక్రమ క్రతువు బ్రహ్మశ్రీ శ్రీపాద లక్ష్మీ నరసింహ శాస్త్రి,,కార్యక్రమం నిర్వహించారు. ఈనాటి కార్యక్రమానికి ప్రముఖ జ్యోతిష్య,పౌరాణిక,వేద, పండితులు శ్రీ మాన్ నంబి వేణుగోపాల ఆచార్య కౌశిక,గారు వేంచేసి మంగళ శాసనాలు అందించారు. ఈనాటి కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు, మాజీ జెడ్పి చైర్పర్సన్ దావ సంత, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గిరి నాగభూషణం, మరియు విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు టీవీ సత్యం, టీవీ సూర్యం, పట్టణ జిల్లా మహిళా అధ్యక్షులు గాజోజు రాధ, సంకోజు లక్ష్మి, పట్టణ అధ్యక్షులు సంకోజి రమణ, రామస్వామి, నిరంజనా చారి, మేడం పెల్లి శ్రీనివాసు, కత్రోజి శ్రీనివాస్,కంపోజి నారాయణ,మద్దుల పల్లి సత్యం, భూమయ్య, గంగారాం, తవుటు రామచంద్రం భక్తులు మాతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతి రంగానికి అనువైన బడ్జెట్

**సంక్షేమ, అభివృద్ధికి కేరఫ్ రాష్ట్ర బడ్జెట్**
**మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మి**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ సంక్షేమం, అభివృద్ధి కి కేరాఫ్ గా మారిందనీ మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవందర్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బుధవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్నివర్గాలకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. సమ్మిళిత అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందనీ, విద్యా, వైద్య, వ్యవస్నాయ, గృహ నిర్మాణం(ఇందిరమ్మ ఇళ్లకు) కూ పెద్ద మొత్తంలో నిధులు కేటాయించడం సంతోషకరమన్నారు. బడ్జెట్ పై ప్రతిపక్షాల ఆరోపణలు అర్థరహితమని చెప్పారు. అప్పుల ఊబిలో కోరుకుపోయిన రాష్ట్రాన్ని ప్రణాళికతో ముందుకు నడుపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి విజయలక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం

**పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్**

రాయికల్ ప్రభాతవార్త:



బీసీలకు 42 శాతం రిజర్వేషన్,ఎస్సీ వర్గీకరణ ఆమోదం కల్పిస్తూ అసెంబ్లీలో బిల్లు ప్రవేశ పెట్టి కాంగ్రెస్ పార్టీ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్ అన్నారు. బుధవారం రాయికల్ పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పాల, క్షీ రాభిషేకం తోపాటు పూలమాల వేసి అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన కుల గణన దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్,మాజీ సర్పంచ్ ఎద్దండి భూమరెడ్డి,హనుమాన్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్,నాయకులు కొయ్యేడి మహిపాల్, బాపురపు నర్సయ్య,బత్తిని భూమయ్య,ఏద్దండి దివాకర్,తలారి రాజేష్,పొన్నం శ్రీకాంత్,షాకీర్, మసూద్,మురళి,మోబిన్,రామ్ రెడ్డి,గోపాల్,భూమా గౌడ్,బత్తిని నాగరాజ్,రాజేష్,బాపురపు రాజీవ్,గుమ్మడి సంతోష్, సాయికుమార్, అశోక్,తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణం ప్రారంభోత్సవం

బీర్ పూర్ ప్రభాతవార్త



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం తాళ్ళ ధర్మారం గ్రామంలో ఎల్లమ్మ గుడి వద్ద కు దారి కోసం ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ సహకారంతో మంజూరు చేసిన ఇజిఎస్ నిదులు 20 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం ప్రారంభించినట్టు తాళ్ల ధర్మారం నాయకులు నరపక రమేష్ తెలియజేశారు. దేవుని గుడి వద్దకు దారి కోసం నిధులు మంజూరు చేసిన సందర్భంగా గ్రామ ప్రజలు ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు . ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నల్ల మహిపాల్ రెడ్డి,నారపాక రమేష్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏనుగు జోగ రెడ్డి,వార్డు సభ్యులు చల్ల లక్ష్మణ్, బందేల మల్లేష్,మేడి గంగారాజం,గ్రామ నాయకులు మాజీ సర్పంచ్ జూపల్లి మల్లేశం,మాజి ఎంపీటీసీ బర్ల లక్ష్మీ నారాయణ,మెడిసెట్టి సత్యనారాయణ,పెద్ద గౌడ్ పర్వతం రాజన్న,బర్ల పెద్ద రాజేశం,చిక్రమ్ మారుతి, బద్ది భీమయ్య,సదాల అశోక్, పొలస వినోద్,నల్ల గంగారెడ్డి,చుక్కరెడ్డి,బండ మహేష్,పర్వతం మహేందర్,పర్వతం సతీష్, మంగురపు శ్రీనివాస్,బర్ల రాజు, పుదరి రాజేశం,కుర్రి మహేష్,దుస సురేష్, సలుగం శ్రీకాంత్,గంగదరి రాజన్న మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

## ఐలవేణి మల్లన్న పట్నాల లో పాల్గొన్న మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత

ప్రభాత వార్త సారంగాపూర్:



సారంగాపూర్ మండలం లో నీ పోతారం గ్రామంలోని బుదవారం ఐల వేణి మల్లన్న పట్నాల, అగ్గి గుండలు అంగరంగ వైభవంగా జరిగాయి మల్లన్న పట్నాల కు ముఖ్య అతిథిగా మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు వారి వెంట సారంగాపూర్ మండల అధ్యక్షుడు తేలు రాజు సీనియర్ నాయకులు సాగి సత్యం రావు, కొలముల రమణ, బైరి మల్లేష్, జోగినిపెల్లి సుధాకర్ రావు, మల్లేశం,అక్కపెల్లి మధు, తిరుపతి, నారాయణ రావు, అక్కపెల్లి బాపు, చిరంజీవి ఐలయ్య కొమురయ్య ఉప్పు సత్తయ్య మహిళలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజలకు అందుబాటులో ఉంటూ సత్వర న్యాయం చేయాలి

**ఎస్పీ అశోక్ కుమార్**

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ వచ్చిన వారికి సత్వర న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం ఆయన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ ను సందర్శి ంచి,స్టేషన్ లో సిబ్బంది పని తీరు, పోలీసు స్టేషన్ పరిధిలోని పరిసరాలను పరిశీలించి, రికార్డులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పోలీసులు ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ సంవర్ధవంతమైన సేవలు అందజేస్తు సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలని అన్నారు. కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా గ్రామాలలో సిసిటీవి లు ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ,ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రమాదాల నివారణకు ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని సూచించారు. పాత నేరస్థుల కదలికలపై నిఘా పెడుతూ విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రతి ఫిర్యాదు దారులతో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని, వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారీగా ఉంటూ బాధితులకు న్యాయం జరిగే విధంగా పని చేయాలని తెలియజేశారు. ఎస్.ఐ అనిల్, పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.




## ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న సుజిత్ రావు

మెట్ పల్లి,ప్రభాతవార్త:



మండలంలోని జగ్గసాగర్ గ్రామంలో శ్రీ సీతారామ చంద్ర స్వామి సప్తమ వార్షికోత్సవం కార్యక్రమంలో బుధవారం టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు పాల్గొని,ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందించగా,గ్రామస్తులు వీరిని శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మానాల లింగారెడ్డి,బద్దం రాజేష్, పిడుగు రాజేందర్ రెడ్డి,వెంకట గిరి,బైండ్ల శ్రీకాంత్,మొగిలి రాజేందర్ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి మున్సిపాలిటీ తైబజార్ వేలం

మెట్‌పల్లి,ప్రభాతవార్త:

మెటుపల్లి మున్సిపాలిటీ లో 202526ఆర్థిక సంవత్సరం కు సంబంధించిన తై బజార్(రోజువారి మార్కెట్) యొక్క వేలం ఈనెల 25 న నిర్వహించబడునని మున్సిపల్ కమిషనర్ మోహన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.పట్టణ పరిధిలో మున్సిపల్ కు లభించే ఆదాయ వనరుల్లో ప్రధానమైన తైబజార్ వేలం నిర్వహణ ఈ నెల 25వ తేదిన మున్సిపల్ కార్యాలయం నందు మధ్యాహ్నం 3 గంటలకు జరగనున్నట్లు,ఇందుకుగాను గాను 24వ తేదిలోపు రూ.2 వేల దరఖాస్తు రుసుము చెల్లించి వేలంలో పాల్గొనాలని సూచించారు.ఇట్టి వేలంలో పాల్గొనేవారు మున్సిపల్ కార్యాలయానికి ఎటువంటి పన్నులు బకాయి లేనట్లు సర్టిఫికెట్ జత పరచాలని,రూ.2లక్షల యాభై వేల డీడీ,రూ.2 లక్షల సాల్వేన్సీ సర్టిఫికెట్ సమర్పించాలని తెలిపారు.

## సునీత విలియమ్స్‌కు స్వాగతం

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :




భారత సంతతి వ్యోమగామి సునీత విలియమ్స్ 9నెలల సుదీర్ఘ విరామం తర్వాత బుధవారం భూమి మీదకు వచ్చిన సందర్భంగా వర్షకొండ ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులు స్వాగతాన్ని తెలియజేశారు. అంతరిక్ష పరిశోధనలో ఆమె సాధించిన విజయం ప్రతి ఆడపిల్లకి ఆదర్శం అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ విజయ భాస్కర్ అన్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు రమేష్, నవత, భారతి రాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతు పక్షపాతి పేదల ప్రభుత్వం

**కాంగ్రెస్ నాయకులు మహంకాళి రాజన్న**

జగిత్యాజగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా రంజక బడ్జెట్ అనీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహంకాళి రాజన్న అన్నారు. అన్నివర్గాలకు సమూచిత స్థానం కల్పిస్తూ బడ్జెట్లో కేటాయింపులు జరిపారని రాజన్న కొనియాడారు. వ్యవసాయం రంగానికి రాష్ట్రం ప్రభుత్వం పెద్ద పీట వేయడం సంతోషకరంమన్నారు. ప్రతి నియోజకవర్గం కూ 3500 ఇల్లు కేటాయిస్తామని పేర్కొని, అందుకు అవసరమైన బడ్జెట్ కేటాయించడం హర్షనీయమని పేర్కొన్నారు. పేదల కల సాకరం అయ్యేలా బడ్జెట్ కేటాయించినా రేవంత్ రెడ్డి ప్రభుత్వనికి రాజన్న ధన్యవాదాలు తెలిపారు.

## పట్టణ పరిశుభ్రతకు సహకరించాలి

**మున్సిపల్ కమిషనర్ మోహన్**

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



మెటుపల్లి పట్టణ పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలని,మున్సిపల్ కార్మికులు పారిశుధ్యం గూర్చి ప్రజలకు వివరించాలని మున్సిపల్ కమిషనర్ మోహన్ అన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ 202425 లో భాగంగా మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య సిబ్బందికి బుధవారం మున్సిపల్ కమిషనర్ మోహన్ తడి చెత్త, పొడి చెత్త, హానికరమైన చెత్త గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ..పారిశుద్ధ్య కార్మికులు ప్రజల వద్దకు వెళ్లి తడి చెత్త, పొడి చెత్త, హానికరమైన చెత్త గురించి ఇంటింటికి తెలియజేస్తూ, చెత్తను వేరు చేసి మున్సిపల్ ఆటోలకు ఇచ్చేలా అవగాహన కల్పించాలి అన్నారు.కార్మికులు ప్రతి ఇంటికి పారిశుద్ధ్య పనులు చేయడానికి వెళ్తారు కాబట్టి, ప్రజలకు పారిశుధ్యం గూర్చి విన్నవించినచో మీ ద్వారా ప్రజల్లో మార్పు కలుగుతుంది అని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యంగా ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ చెత్తను వీధులలో పారవేయకుండా, మురికి కాలువలలో వేయకుండా మున్సిపల్ వాహనాలకు అందివ్వాలని,మెట్పల్లి మున్సిపాలిటీని క్లీన్ సిటీగా, చెత్త రహిత పట్టణంగా ఉండటానికి కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ వెంకటలక్ష్మి శ్రీ, ఇన్చార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్,హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు,ముజీబ్, అశోక్ ,నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత లక్ష్యంతో చదవాలి

**మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్**

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదివి, మంచి ఉత్తీర్ణతను సాధించి గురువులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్ అన్నారు. మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు బుధవారం ప్యాడ్లు, పెన్నులు విద్యార్థులకు అందజేశారు. ప్రతి సంవత్సరం ఆనవాయితీగా ఇస్తున్నట్లుగానే ఈ సంవత్సరం విద్యార్థులకు అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూపతి, ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ విజయలక్ష్మి శ్రీ, ఉపాధ్యాయులు స్వామి, రాజేంద్రప్రసాద్, సుమతి, వనిత, భూలక్ష్మి శ్రీ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని దానాల్లో కెల్లా రక్తదానం మిన్న

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:



అన్ని దానాల్లో కెల్లా రక్తదానం మిన్న అని జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మైలరపు ల్నిబద్రి అన్నారు. వైశ్యకుల గురువు శ్రీ శ్రీ వామనాశ్రమ స్వామీజీ 21 వ పట్టాభిషేకాన్ని పునస్కరించుకొని బుదవారం వామనాశ్రమ స్వామీజీ గురు సేవా సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మైలారపు లింబాద్రి పిలుపు మేరకు మెట్పల్లి పట్టణంలోని బ్లడ్ బ్యాంకులో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఇట్టి శిబిరం లో పలువురు వైశ్యులు రక్తదానం చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వైశ్య కుల గురువు శ్రీ శ్రీ వామనాశ్రమ స్వామీజీ 21 వ పట్టాభిషేకాన్ని పునస్కరించుకొని నేడు అదిలాబాద్ పట్టణంలో వైశ్య సంఘ భవనంలో ఉదయం 9 గంటలకు గురు పట్టాభిషేక కార్యక్రమం కలదు కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో మెట్పల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మైలారపు రాంబాబు, కట్కం శంకర్ ,చాడ శ్రీనివాస్, అనంతుల రమేష్ ,జిల్లా సాయి, కోట కిరణ్ కుమార్ ,జక్కని కేతన్,తదితరులు పాల్గొన్నారు.

## భూమక్క ఎప్పటికి సజీవమే

**ప్రతిమ కాలేజీకి భూమక్క పార్థివ దేహం దానం**

**చిట్ల రవీందర్ కుటుంబాన్ని అభినందించిన కాలేజ్ యాజమాన్యం**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఒక అమ్మ చనిపోయి కూడా మృతదేహం రూపంలో కాబోయే వేల మంది డాక్టర్లకు ఉపయోగపడనున్నది.తాను బతికి ఉన్ననాల్లు బిడ్డగా, తల్లిగా, అత్తగా, నానమ్మ, అమ్మమ్మగా కుటుంబానికి అమ్మగా సేవలు అందించి తనువు చాలించినప్పటికి వైద్యులకు తమ వృత్తి నైపుణ్యాలకు ఆమే పార్థివా దేహం ఉపయోగపడడమే కాకుండా మెడికల్ కళాశాలలో ఆమే నిత్యం కళ్ళముందే దర్శనం ఇస్తూ సజీవంగానే ఉన్నాను అంటోది భూమక్క.కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం....జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన చిట్ల భూమక్క (85) నాలుగు రోజుల క్రితం స్వగృహంలో మృతి చెందారు.అయితే భూమక్క కుమారుడు చిట్ల రవీందర్ నా తల్లి బతికుండగా నాకుటుంబానికి ఏ లోటు లేకుండా అన్ని రకాల సేవలు అందించి ఉన్నతంగా తీర్చి దిద్ధిందనితెలిపారు.

## బి సి రిజర్వేషన్ బిల్లుకు మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

### పర్మాల మల్లేశం మండల అధ్యక్షులు

,ప్రభాతవార్త వీర్నపల్లి

రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద బుధవారం రోజు జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు పర్మాల మల్లేశం ఆధ్వర్యంలో పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం అసెంబ్లీలో బీసీ బిల్లు ప్రవేశపెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దలు సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,రాష్ట్రంలో ఇంతకు ముందు ఉన్న బిసిల రిజర్వేషన్లను 29 శాతం నుంచి 42 శాతానికి పెంచుతూ అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసినందుకు గాను అఖిలపక్ష పార్టీలకు బి ఆర్ ఎస్,బిజెపి ఎంఐఎం, సిపిఐ టిడిపి పార్టీ ల నాయకులకు అన్ని పార్టీల తెలంగాణ ఎంపిలకు జాతీయ సంక్షేమ సంఘం వీర్నపల్లి మండల పక్షాన ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖలు గర్జనపెల్లి మల్లేశం,అడవిపదిర గ్రామ శాఖ అధ్యక్షులు బాజిగారి రాజు సలహాదారుడు దేశరాజు సత్తయ్య, కోశాధికారి దేశరాజ్ తిరుపతి, గ్రామ శాఖ వీర్నపల్లి మామిళ్ల మోహన్, కార్యదర్శి మహేందర్ గౌడ్, తెలుగు యువత దేశరాజ్ అనిల్ కార్యదర్శి బోడ చిన్న వెంకటి, దేశరాజు కుమార్, కోశాధికారి తౌటు మహేందర్, మీడియా ఇన్చార్జి పిట్ల నాగరాజు, సంఘ శేఖర్,ఇస్కిల వేణు, కుమ్మరి అంజయ్య, కుమ్మరి ఎల్లం,భూత నారాయణ,మండల బిసి సంఘం నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది

## మాధ్యమాల్లో అసభ్యకర పోస్టు పెట్టిన వ్యక్తులపై కేసు నమోదు

ఇల్లంతకుంట, ,ప్రభాతవార్త

స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పై పాత వీడియోస్ ను అసభ్యకరంగా ఎడిట్ చేసి ఇతరులను రెచ్చగొట్టే విధంగా పోస్టు పెట్టిన పెద్ద లింగాపూర్ గ్రామానికి చెందిన కముటం శ్రీధర్ ,పసుల బాబు పై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. వాట్సాప్, పేస్ బుక్ లో పోస్ట్ పెట్టి ఇతరుల మనోభావాలు దెబ్బతినే విధంగా చేయడం సమాజానికి మంచిది కాదన్నారు. మండలానికి చెందిన భూంపల్లి రాఘవరెడ్డి చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చెయ్యడం జరిగిందన్నారు. మండలంలో ఎవరైనా ఇతరుల మనోభావాలు దెబ్బతినే విధంగా, వర్గాల మధ్య రెచ్చగొట్టే విధంగా సోషల్ మీడియాలో మరియు వాట్సాప్ గ్రూపులలో వీడియోస్ గాని, అసభ్యకరమైన, రెచ్చగొట్టే రాతలు రాసి పోస్టులు పెట్టినట్లయితే వారిపై చట్ట ప్రకారంగా కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు.



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బిగితే గారిని మర్యాదపూర్వకంగా కలిసిన గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు

ఎల్లారెడ్డిపేట మార్చి 19,ప్రభాతవార్త

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బిగితే ను జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు చిదుగు గోవర్ధన్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో పులి లక్ష్మీ ౣపతి గౌడ్ తాజా మాజీ సర్పంచ్ కొండాపురం బాల్ రెడ్డి, కొండ రమేష్ గౌడ్, బండ దేవదాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

# రైతుల సమస్యలుపరిష్కరించాలి

### సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్ రెడి



ఇల్లంతకుంట, ప్రభాతవా

మండలములో రైతులు ఎదుర్కొంటున్న సాగు నీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. మండలములోని పెద్దలింగాపురం గ్రామంలో గత 17 రోజులుగా చేస్తున్న రైతుల నిరాహారదీక్ష కార్యక్రమంలో బుధవారం ఆయన పాల్గొన్నారు. సంఘీభావం ప్రకటించారు. ఆయన మాట్లాడుతూ ఆరవ కాలువ పనులు ప్రారంభించి 10 వేల ఎకరాలకు నీరు అందించాలని అన్నారు. మూడు కిలోమీటర్ల కాలువను తవ్వి మూడు కోట్ల రూపాయల ఖర్చు చేస్తే పదివేల ఎకరాలకు సాగునీరు అందుతుందని సూచించారు.15 నుంచి 20 చెరువులు, కుంటలు నిండుతాయనిఆశాభావం వ్యక్తం చేశారు. పాలకవర్గాలు పట్టించుకోకపోవడం శోచనీయమని అన్నారు. రైతుల పంటలకు నీళ్లు వస్తే పంటలు పండించి సమాజానికి దేశానికి రైతన్న అన్నదాతగా నిలుస్తారని అన్నారు. ధర్నా చేస్తున్న రైతులకు ఏమాత్రం సొంత ప్రయోజనాలు లేవని, కేవలం సమాజం కోసం బతుకుతున్న వాళ్ళు రైతులు అన్నారు. ప్రజల ప్రభుత్వం అని చెపుతున్న నాయకులు ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు. ఏ మాత్రం ఆలస్యం చేయకుండా మూడు కోట్ల రూపాయల నిధులు తెచ్చి మూడు కిలోమీటర్లు తవ్వి రైతాంగానికి నీరు అందించాల్సిందిగా ఈ ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుంటి వేణు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బోయిన అశోక్, జిల్లా కార్యవర్గ సభ్యులు మంద సుదర్శన్ ,బొంపల్లి భూమిరెడ్డి, తిరుపతిరెడ్డి ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మంద అనిల్ ,రైతులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన జ్ఞానదీప్ విద్యార్థులు

ఎల్లారెడ్డిపేట మండలం మార్చి 19,ప్రభాతవార్త



ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామంలోని జ్ఞానదీప్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు శ్రీనివాస రామానుజన్ మ్యాథ్స్ టాల ెంట్ ఒలంపియాడ్ పరీక్షలో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించి అత్యుత్తమ ప్రతిమ కనబరిచారు. హైదరాబాదులోని రవీంద్ర భారతి ఆడిటోరియంలో రాష్ట్రస్థాయి నాలుగో ర్యాంకు సాధించిన కె సాయి సృజిత్, జిల్లాస్థాయి మొదటి ర్యాంకు సాధించిన కె సాయి రిషిత్ లకు ముఖ్య అతిథి తెలంగాణ రాష్ట్ర ఇన్కమ్ టాక్స్ కమిషనర్ శ్రీ జీవన్ లాల్ లావిడియా గారు అవార్డులు అందజేశారు. ఇంతే కాకుండా బి అనిరుద్ జిల్లాస్థాయి రెండవ ర్యాంక్, ఏ హర్షిత జిల్లాస్థాయి రెండవ ర్యాంక్, ఏం తనుష్, పి.శ్రీనీత్ రెడ్డి, ఎం మహిమ, బీవీ ధనుష, జి అజయ్, ఎన్ హర్షవర్ధన్లు జిల్లాస్థాయి ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మిట్టపల్లి లక్ష్మీ ౣనారాయణ ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించారు.

## పైప్ లైన్ మిగులు పనులు ప్రభుత్వం వెంటనే పూర్తి చేయాలనీ ఎమ్మార్వోకు అందజేత

వీర్నపల్లి ప్రభాత వార్త

ప్రభుత్వం రాయిని చెరువు పైప్ లైన్ లిఫ్ట్ ఇరిగేషన్ మిగులు పనులు వెంటనే పూర్తి చేసి పంటలకు నీరు అందించాలని మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య అన్నారు బుధవారం రోజు రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండల కేంద్రంతో పాటు మద్దిమల్ల,వన్ పల్లి, అడవిపదిర, రంగంపేట గ్రామల్లో ఉన్న చెరువులను నీటితో నింపి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మద్దిమల్ల రాయన్ చెరువు నుండి రైతులతో కలిసి వారికి మద్దతుగా పాదయాత్రలో పాల్గొని మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అక్కడి నుండి స్థానిక ఎమ్మార్వో కార్యాలయం వరకు పాదయాత్ర గా వెళ్లి ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేసిన రాజన్న సిరిసిల్ల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య,నాఫ్కప్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు, వీర్నపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## తెలంగాణ యువతను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

ముస్తాబాద్ ప్రభాతవార్తా



ఉద్యోగ అవకాశాలు కల్పించలేకపోయిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు రాజీవ్ యువ వికాసం అనే కొత్త నాటకానికి తెరలేపింది. యువతకు ఉజ్వల భవిష్యత్తును హామీ ఇస్తూ ఈ పథకాన్ని ప్రకటించినా, నిజానికి ఇది మోసం చేసేందుకు వేసిన మరొక ఉచ్చుగా మారింది.రేషన్ కార్డుతో కొత్త డ్రామా!కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామంటూ, యువతను పాత రేషన్ కార్డుల్లో తమ పేర్లు తొలగించుకోవాలని ప్రేరేపించారు. కానీ, ఇప్పుడు రేషన్ కార్డు లేకపోతే "రాజీవ్ యువ వికాసం"కు అర్హులు కారని చెబుతున్నారు. ఇది మరోసారి నిరుద్యోగ యువతను మోసం చేయడమేనని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ఘనంగా పది విద్యార్థులకు వీడ్కోలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండలం దమ్మన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు బుధవారము ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు చింతపల్లి వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి అత్యధిక మార్కులు సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. పాఠశాలతో విద్యార్థులకు ఉన్న అనుబంధాలు, అనుభవాలు పంచుకున్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు చేసిన ఆటపాటలు పలువురిని అలరించాయి. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు బొయన్న గారి నారాయణ, ఉపాధ్యాయులు తాడూరి సంపత్ కుమార్, మారేపల్లి రాజు, గుడి కాడికి కొమరయ్య, శనిగరం నారాయణ, అజ్మీర కవిత, జడల విజయశ్రీ లతోపాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## నీరందక ఎగువ మానేరు కింద ఎండుతున్న పంట పొలాలు

గంభీరావుపేట. ప్రభాతవార్త:



ఆరుగాలము కష్టించి పండించే రైతులకు నిరాశే ఎదురవుతుంది. కళ్ళు ఎదుట ఎండుతున్న పంట పొలాలను చూసి రైతులు జీర్ణించుకోలేకపోతున్నారు. గంభీరావుపేట మండలం నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్టు పరిధిలోని 7వ నంబర్ కాలువ కింద సాగునీరు అందక పంట పొలాలు ఎండిపోతున్నాయని రైతులు బుధవారము ఆవేదన వ్యక్తం చేశారు. మండల పరిధిలోని మల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన పలువురు రైతులు ఎండిన పంట పొలాల్లో నిరసన వ్యక్తం చేశారు.ా పలువురు రైతులు మాట్లాడుతూ ఎగువ మానేరు 7వ నంబర్ కాల్వ ద్వారా మల్లారెడ్డిపేట గ్రామ పరిధిలో దాదాపు 300 ఎకరాల ఆయకట్టు ఉందని తెలిపారు. ఈ ఏడు ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండి చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందుతుందని ఎంతో ఆశతో పంట పొలాలు సాగు చేశామని, పంట చేతికి వచ్చే సమయానికి సాగునీరు అందక పంట పొలాలు ఎండి బీటలు వారుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పంటల సాగుకై వేల రూపాయల అప్పులు చేసి పంట సాగుకు పెట్టుబడి పెట్టినట్లు తెలిపారు. కళ్ల ఎదుట పంట పొలాలు నీరందక ఎండిపోతే తాము అప్పులు ఎలా చెల్లించి, బతికేదని రైతులు కన్నీటి పర్వతమయ్యారు. ప్రాజెక్టు నందు పుష్కలంగా నీరు నిల్వ ఉన్న 7వ నంబర్ కాలువ కింద చివరి ఆయకట్టుకు నీరు అందడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు చివరి ఆయకట్టువరకు సాగునీరు అందించి ఎండిపోతున్న పంట పొలాలను కాపాడాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

## నిరుపేద వైద్య ఖర్చులకు ఎల్ఓసి అందజేత

ఇల్లంతకుంట, ప్రభాత వార్త

పెద్ద లింగాపూర్ గ్రామానికి చెందిన కీర్తి రాజు అనే నిరుపేద యువకుడి వైద్య ఖర్చుల కోసం బుధవారం ఎల్ ఓసి అందించారు. గత కొన్ని నెలలుగా కిడ్నీ సంబంధిత వ్యాధితో తీవ్రంగా బాధపడుతున్న విషయం గ్రామస్థుడు నవీన్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు సమాచారం అందించారు. ఎమ్మెల్యే అసెంబ్లీలో బిజీగా ఉన్న తక్షణమే స్పందిస్తూ ,రాజు ను హైదరాబాదులోని నిమ్స్ లో అడ్మిట్ చేయాలని తెలిపారు. అక్కడ వైద్యులు రెండు కిడ్నీలు చెడిపోయి తీవ్రంగా అనారోగ్యంగా ఉన్నాడని తెలపడంతో ,వెంటనే ఎమ్మెల్యే 2 లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసిని మంజూరు చేయించారు. నిమ్స్ హాస్పిటల్లో కుటుంబ సభ్యులకు మాజీ ఎంపిపి ఐలయ్య అందించారు.ఈ కార్యక్రమంలో కీర్తి వేణు, పసుల కేశవులు, మాజీ సర్పంచ్ పల్లే రాజశేఖర్ లు ఉన్నారు.

# జాతీయ రహదారి నిర్మాణం పనులు వేగవంతం చేయాలి

**-మంథని డివిజన్ కార్యాలయాల సముదాయ నిర్మాణానికి స్థలం గుర్తించాలి**

**- మంథని లో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

మంథని ప్రభాతవార్త:



వరంగల్ మంచిర్యాల గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా బుష్ క్లియరెన్స్ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని ప్రాంతంలో విస్తృతంగా పర్యటించారు. మం థని రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం, కమ్యూనిటీ హెల్త్ సెంటర్, మాతా శిశు ఆరోగ్య కేంద్రం, అడవి సోమన పల్లి గ్రామంలో నిర్మా ణం అవుతున్న ఇందిరమ్మ ఇండ్లు, ప్రాథమిక పాఠశాలలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జాతీయ రహదారి ప్యాకేజీ 1 లో భాగంగా మంత్రి మండలం పుట్టపాక వరకు ట్రెంచ్ కటింగ్ పనులు పూర్తి చేశామని, రోడ్డు అలైన్మెంట్ లోపల రోడ్డు వేసేందుకు వీలుగా పిచ్చి మొక్కలు తొలగించాలని, బుషెస్ క్లియరెన్స్ పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. మంథని డివిజన్ పరిధిలో కార్యాలయాల సముదాయం నిర్మించుకునేందుకు వీలుగా అనువైన స్థలాన్ని ఎంపిక చేసి ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో చేపట్టిన రేనోవేషన్ పనులను పరిశీలించిన కలెక్టర్ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. పెద్దపల్లి నుంచి మంథని ప్రాంతానికి గైనకాలజిస్ట్ ను కేటాయించడం జరిగిందని, మంథని మాతా శిశు ఆసుపత్రిలో ఈ నెల 22 నుంచి ఈ సేవలు మరింత విస్తృతంగా అందుబాటులో ఉంటాయని కలెక్టర్ పేర్కొన్నారు. అడవి సోమన్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలు పంపిణీ చేసిన లబ్ధిదారుల ఇండ్ల నిర్మాణాలను కలెక్టర్ పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు జి. మంజులతో ఇంటి నిర్మాణం పై కలెక్టర్ చర్చించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ యాప్ లో నమోదు చేస్తూ లబ్ధిదారులకు ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. అడవి సోమన్ పల్లి లోని ఉచ్చతర ప్రాథమిక పాఠశాలలో చేపట్టిన మౌలిక వసతుల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు అందేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి విద్యార్థికి తెలుగు ,ఆంగ్లం చదవడం రాయడం, కనీస గణిత సామర్థ్యం ఉండేలా ఉపాధ్యాయులు పని చేయాలని అన్నారు. కలెక్టర్ వెంట మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, ఇంచార్జి తహసిల్దార్ గిరి, మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్, సారంగాపూర్ మండలాల్లో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్

రాయికల్ ప్రభాతవార్త:



బుధవారం రోజున రాయికల్ మండల బోర్నపల్లి గ్రామంలోని 20 లక్షల వ్యయంతో చేపట్టుతున్న హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణ దశలో ఉన్న పనులను క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు.నెల రోజుల లోపు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.ఇటిక్యాల గ్రామంలో 9 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను అధికారులతో కలిసి పరిశీలించి. నెల రోజుల వరకు త్వరితగతిన నిర్మాణ పనులను పూర్తి చేయాలని అధికారులకు తెలిపారు.అల్లిపూర్ గ్రామంలో 20 లక్షల వ్యయంతో చేపడుతున్న పల్లె దవఖాన సబ్ సెంటర్ నిర్మాణ పనులను పరిశీలించి.ఏప్రిల్ మొదటి వారంలో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.సారంగాపూర్ మండలం లచ్చక్క పేట గ్రామంలో చేపడుతున్న సిసి రోడ్ వర్క్స్ అని కూడా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.నాగునూర్ గ్రామంలో 20 లక్షల వ్యయంతో చేపడుతున్న పల్లె దవాఖాన నిర్మాణ దశలో ఉన్న పనులను పరిశీలించి. 2 నెలల లోపు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని తెలిపారు.హెల్త్ సబ్ సెంటర్లు ఎన్ఆర్ఈజీఎస్ క్రింద చేపడుతున్న సిసి రోడ్డు వర్క్స్ అన్ని కూడా వేగవంతంగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు ఆదేశించారు.కలెక్టర్ వెంట ఆర్డీవో, మధు సుధను, డిఈ మిలిందు, ఎమ్మార్వో, ఎంపీడీవో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఎలాంటి భయాలు లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలి

**-విద్యార్థి దశలోనే మన భవిష్యత్తు డిసిపి కరుణాకర్ -విద్యార్థులకు పరీక్ష సామాగ్రి, యువతకు వాలీబాల్ కిట్ల పంపిణీ**

ఓదెల ప్రభాతవార్త:





పోలీస్ మీకోసం కార్యక్రమంలో భాగంగా ఓదెల మండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలతో పాటు కస్తూర్బా మోడల్ స్కూల్ పాఠశాలలో పదవ తరగతి పరీక్ష రాయబోయే విద్యార్థులకు పోలీస్ మీకోసం లో భాగంగా విద్యార్థులకు అవగాహన, పరీక్ష సామాగ్రి అందజేసే కార్యక్రమాన్ని ఉన్నత అధికారుల ఆదేశాల మనకు పోత్కపల్లి పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహించినారు ఈ కార్యక్రమానికి పెద్దపల్లి డిసిపిగా బాధ్యతలు చేపట్టి మొట్టమొదటిసారిగా ఓదెల జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు ముఖ్య అతిథులుగా వచ్చిన పెద్దపల్లి డిసిపి. పి కర్ణాకర్ కు అదేవిధంగా ఏసిపి గజ్జి కృష్ణకు విద్యార్థులు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు మండల అధికారులు ఘన స్వాగతం పలికారు ముందుగా డిసిపి కర్ణాకర్ జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించినారు ఈ సందర్భంగా విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, కంపాస్ బాక్స్, పెనులను డిసిపి కరుణాకర్, ఏసిపి గజ కృష్ణ చేతుల మీదుగా అందజేసినారు అలాగే ఓదెల, కనగర్తి, పోత్కపల్లి యువతకు వాలీబాల్ కిట్లు అందజేసినారు ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి డిసిపి మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు దగ్గర పడే కొద్ది విద్యార్థులలో ఆందోళన ఉంటుందని భయం ఆందోళన వేడి ఆత్మవిశ్వాసం ఉంటే అంతిమ విజయం మీ సొంతమని డిసిపి కరుణాకర్ అన్నారు అదేవిధంగా పరీక్ష రాసే విద్యార్థిని విద్యార్థులకు పూర్తి అవగాహన కల్పిస్తూ ప్రతి విద్యార్థి నిర్భయంగా ఎలాంటి భయాలకు ఒత్తిడికి లోన్ కాకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాయాలని సూచించారు ఒత్తిడిని అధిగమించి ముందుకు సాగాలని పరీక్షలలో మంచిగా రాణించి మంచి ప్రయోజకులు గా పేరు పొందినప్పుడే విద్యార్థుల తల్లిదండ్రులు ఎంతో సంతోషపడతారని తల్లిదండ్రులు కన్న కలలను సాకారం చేసిన పిల్లలకు సమాజంలో మంచి గుర్తింపు ఉంటదని అదేవిధంగా విద్యార్థులు క్రమశిక్షణగా మేదులుతూ మంచి పట్టుదలతో చదవాలని విద్యార్థులు ఎక్కడైతే మనసు ఉంటుందో అక్కడనే మార్గం ఉంటుందని ముఖ్యంగా మీ మీద మీకు నమ్మకం ఉండాలని ఇప్పటికైనా శ్రద్ధతోటి చదివితే ఏదైనా సాధించవచ్చని సెల్ ఫోన్ వాడడం వలన మన సమయం అంతా వృధా అవుతుందని అన్నారు సెల్ ఫోన్లు అందులో ఎన్నో ఉన్నాయని అవి మంచి కొరకు వాడాలని సెల్లు ఫోన్లో అనవసరమైనవి చూడడం వలన మన భవిష్యత్తును, తలరాతను మార్చి సమాజంలో మంచి గుర్తింపు లేకుండా చేస్తదని సెల్ ఫోన్ మంచి కొరకు వినియోగించాలని అదేవిధంగా మనం ఒక ఉన్నత స్థాయిలో ఉండాలంటే అది విద్యార్థి దశలోనే సాధ్యపడుతుందని మన జ్ఞానాన్ని మంచి గురించి వాడి చదువులో విజయం సాధించడానికి మంచిగా చదువుతే ,నేర్చుకుంటే నే విద్య వస్తది విద్యార్థి దశలో చదివేటప్పుడు మనం దేనిని ఎన్నుకుంటున్నామో అది సొసైటీకి ఉపయోగపడేలా ఉండాలని సొసైటీకి ఉపయోగ పడితేనే సొసైటీలో ప్రతి ఒక్క విద్యార్థి ఉన్న స్థాయికి ఎదిగి మంచి పేరు తెచ్చుకోవాలని అదేవిధంగా 10వ తరగతి పరీక్షలలో మంచిగా రాసి మంచి మార్కులతో విద్యార్థులు అందరూ 100!! ఉత్తీర్ణులు కావాలని డిసిపి కరుణాకర్ విద్యార్థులకు సూచించారు ఈ సందర్భంగా ఎంఈఓ వై రమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ నారాయణ లు పాఠశాలకు ముఖ్య అతిధులు వచ్చిన డిసిపి కర్ణాకర్ ను, ఏసిపి గజ్జి కృష్ణను ,సీఐ సుబ్బారెడ్డి , ఎస్సై దీకొండ రమేష్ తోపాటు ఇతర అధికారులను శాలువాలతో ఘనంగా సన్మానించినారు ఈ కార్యక్రమంలో సైకియాట్రిస్ట్ అనిత హరి ప్రసాద్ జి అంజన్ కుమార్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జి శ్రీనివాస్, కస్తూర్బా ఎస్ఓ జ్యోతి, ప్రధానోపాధ్యాయులు బి సాంబయ్య ,ఎన్ ఏసుదాసు, ఈజే సర్వోత్తమ్ రెడ్డి, మరియు టీచర్స్ ఏఎస్ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# రేపటి నుంచి పదవ తరగతి పరీక్షలు

**- పరీక్షలు రాయనున్న విద్యార్థులు 6768 మంది**

**- ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు పరీక్షలు**

సిరిసిల్ల బ్యూరో, మార్చి 19, ప్రభాతవార్త :

సంవత్సర కాలం పాటు పదవ తరగతి విద్యార్థినీ, విద్యార్థులు పుస్తకాలతో కుస్తీ పడి చదువుతూ పరీక్షలకు సిద్ధమయ్యారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో వార్షిక పరీక్షల నిర్వహణకు జిల్లా యంత్రాంగం, విద్యా శాఖ అధికారులు సర్వం సిద్ధం చేశారు. ఈ నెల 21 నుంచి ఏప్రిల్ 4 వరకు పరీక్షలు కొనసాగనున్నాయి. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు జరుగనున్నాయి. జిల్లా వ్యాప్తంగా మొత్తం 36 పరీక్ష కేంద్రాలలో పరీక్షల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. ఈ పరీక్ష కేంద్రాలలో మొత్తం 6768 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఇందులో బాలికలు 3717, బాలురు 3051 మంది పరీక్షలు రాయనున్నారు. జిల్లాలో పదవ తరగతి పరీక్షల నిర్వహణ కోసం చీఫ్ సూపరిండెంట్‌లు 35, డిపార్ట్‌మెంట్ అధికారులు 35, రెండు ఫ్లయింగ్ స్క్వాడ్స్‌ను ఏర్పాటు చేశారు. అలాగే సిట్టింగ్ స్కాడ్స్‌ను సెంటర్‌కు ఒకరి చొప్పున ఏర్పాటు చేశారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండ అధికారులు ఏర్పాట్లు చేశారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగేందుకు చీఫ్ సూపరిండెంట్‌లు, డిపార్ట్‌మెంట్ అధికారులు, సిట్టింగ్ స్క్వాడ్స్‌ను నియమించారు. విద్యార్థులతోపాటు ఇన్విజిలెటర్లు పరీక్ష కేంద్రాల్లోకి సెల్‌పోన్‌లు, ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించడం లేదు. విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తరువాతే పరీక్ష కేంద్రాల్లోకి పంపనున్నారు. జిల్లాలోని సమస్యాత్మక పరీక్ష కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. ప్రశాంతంగా విద్యార్థులు పరీక్షలు రాసేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు విద్యా శాఖ అధికారులు తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో ప్యాన్లు, ట్యూబ్‌లైట్లు, తాగునీరు, విద్యుద్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. విద్యార్థులు అరగంట ముందే పరీక్ష కేంద్రాలకు తప్పని సరిగా చేరుకోవాల్సి ఉంటుంది. పరీక్ష కేంద్రాల వద్ద సమయానికి ఎవరైన రాకపోతే కేవలం ఐదు నిమిషాలు మాత్రమే ప్రభుత్వం గ్రేస్ పీరియడ్స్ అవకాశం కల్పించింది.

**- పదవ తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు**

**- జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు**



జిల్లాలో పదవ తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా విధ్యాదికారి జనార్దన్ రావు తెలిపారు. విద్యార్థులందరు అరగంట ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని కోరారు. సెల్‌పోన్‌లు, ఎలక్రానిక్ పరికరాలు అనుమతించమని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండ ప్యాన్లు, ట్యూబ్‌లైట్లు, తాగునీటి సరఫరా, ఎఎన్‌ఏంలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఎలాంటి సంఘటనలకు అవకాశం లేకుండ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించడానికి సర్వం సిద్ధం చేసినట్లు డిఈఓ తెలిపారు.

# విద్యార్థులకు హాల్ టికెట్ల అందజేసిన జిఎం

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్ చేతుల మీదుగా సెక్టార్ 2 సింగరేణి హైస్కూల్‌లో పదవ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు బుధవారం హాల్ టికెట్లను అందజేశారు. సెక్టార్ 2 సింగరేణి పాఠశాల నుంచి 59 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు వ్రాయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్, అధికార ప్రతినిధి దేవరకొండ కిరణ్ బాబు, ప్రధానోపాధ్యాయులు బి.శ్రీనివాస్, పాఠశాల అధ్యాపకులు స్వర్ణలత, శశికళ, శ్రీలత, హెప్ సి భా, సుజాత, శోభా రాణి, పూర్ణ చందర్ తదితరులున్నారు.



# సీఎం కృషితోనే ఎస్సీ వర్గీకరణకు ఆమోదం

### ముఖ్యమంత్రి రేవంత్ ను అభినందించిన ఎస్సీ ఎమ్మెల్యేలు

*తిమ్మాపూర్, వార్త:*

ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదం నేపథ్యంలో బుధవారం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ కమిటీ హాల్‌లో ఎస్సీ నాయకులు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డితో సమావేశమయ్యారు. ఎస్సీ వర్గీకరణ అమలుకు కృషి చేసినందుకు సీఎంకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణ రాష్ట్రంలోని దళితుల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి నూతన దిశను చూపనుందని అభిప్రాయపడ్డారు. గతంలో ఎన్నోసార్లు ఈ సమస్యపై చర్చించినప్పటికీ, ఎప్పటికీ సాధ్యపడని పని ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి పాలనలో కార్యరూపం దాల్చడం గొప్ప ముందడుగని ఆయన పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం పొందడం ద్వారా కాంగ్రెస్ పార్టీ దళితుల పక్షపాతి అని మరోసారి రుజువైందన్నారు. స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి దళితులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటోందని అన్నారు. పార్టీలో, ప్రభుత్వంలో ఎస్సీలకు కాంగ్రెస్ పార్టీ ఎన్నో అవకాశాలు ఇచ్చిందని తెలిపారు. బాబూ జగ్జీవన్ రామ్‌కు కేంద్రంలో వివిధ శాఖల బాధ్యతలను అప్పగించి గౌరవించిందని పేర్కొన్నారు. దేశంలోనే తొలిసారిగా ఎస్సీ వ్యక్తి దామోదరం సంజీవయ్యను ముఖ్యమంత్రిగా చేసిన ఘనత కూడా కాంగ్రెస్ కే దక్కుతుందన్నారు.



వర్గీకరణ వెనుక ప్రభుత్వ సంకల్పందశాబ్దాలుగా కొనసాగుతున్న ఎస్సీ వర్గీకరణ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించేందుకు ప్రభుత్వం ముందుకు రావడం అభినందనీయమని ఎమ్మెల్యే కవ్వంపల్లి అన్నారు. దళితుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ ప్రభుత్వం సరికొత్త పాలనా దృక్పథాన్ని అవలంబిస్తోందన్నారు. సమాజంలో సామాన్య దళితుడి అభివృద్ధికి ఇది పెద్ద మైలురాయి అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. దళిత హక్కుల కోసం గతంలో జరిగిన అనేక ఉద్యమాలకు సజీవ సాక్ష్యంగా ఈ ప్రభుత్వం నిలుస్తుందన్నారు. ఈ సమావేశంలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, వైద్య ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, నీటి పారుదలశాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే కడియం శ్రీహరితో పాటు పలువురు ఎమ్మెల్యేలు, దళిత నాయకులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ ట్రైనీటాట్స్ వార్షికోత్సవ వేడుకలు

*కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:*

విద్యార్థులకు క్రమశిక్షణ అనేది చాలా ముఖ్యమని, క్రమశిక్షణతో అపూర్వ విజయాలు సొంతం చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జిల్లా కలెక్టర్, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డితో కలిసి కరీంనగర్ వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ ట్రైనిటాట్స్ ప్రాంగణంలో "ఫ్లోరెంటో" పేరుతో నిర్వహించినటువంటి అల్ఫోర్స్ ట్రైనీటాట్స్ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సరస్వతి మాత విగ్రహానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా కృషిచేసి అన్ని రంగాలలో పై చేయి సాధించడమే కాకుండా ఘనవిజయాలు నమోదు చేయాలన్నారు. సమాజంలో గర్వించదగ్గ విద్యార్థులుగా ఉండాలని సూచిస్తూ ప్రతి ఒక్కరూ వారికి నేర్పినటువంటి విషయాలను తూచా తప్పకుండా సాధన చేసి పట్టు సాధించినట్లయితే ఏ పోటీ పరీక్షల్లో అయిన విజయాన్ని సులభంగా సాధించడమే కాకుండా అత్యుత్తమ స్థానాల్లో స్థిరపడవచ్చని చెప్పారు. నేడు ప్రపంచంలో అనేక మార్పులు వస్తున్నాయని ముఖ్యంగా విద్యార్థులకు బోధించే మార్గాలు చాలా విప్లవమాత్మకంగా మారుతున్నా యన్నారు. వాటన్నింటిని కూడా ఉపాధ్యాయులు దృష్టిలో పెట్టుకొని సరియైన మార్గంలో అమలు పరచడమే కాకుండా సత్ఫలితాలు సాధించే దిశగా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. భారతదేశంలో విద్యార్థులకు అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకున్నట్లయితే ఉన్నత స్థానాలలో స్థిరపడతారని చెప్పారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో డాక్టర్ వి. నరేందర్ రెడ్డి సారథ్యంలో విద్యార్థులు అన్ని రంగాల్లో పై చేయి సాధించడమే కాకుండా ఇతరులకు ఆదర్శంగా నిలవడం చాలా హర్షించదగ్గ విషయమని చెప్పారు. అనంతరం అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు పాఠశాల స్థాయిలో నిపుణులైన ఉపాధ్యాయులచే అత్యుత్తమ శిక్షణ ఇప్పిస్తూ వారి విజయానికి కావలసిన వనరులను సమకూరుస్తున్నామని చెప్పారు. ప్రణాళికలను రూపొందించి వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీస్తూ వివిధ స్థాయిలలో నిర్వహింపబడే పోటీ పరీక్షలకు సైతం ఎంపిక చేస్తూ ముందంజలో నిలుపుతున్నామని తెలిపారు. తల్లిదండ్రులు కూడా వారి పిల్లలకు కావలసినవి సమకూర్చడమే కాకుండా పిల్లల విద్యను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ లోటుపాట్లను సరిదిద్ది వారిని అగ్రస్థానంలో కొనసాగించే విధంగా కృషి చేయాలన్నారు. అపార అనుభవం కలిగిన జిల్లా కలెక్టర్ ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కలలను సాకారం చేసుకోవాలని సూచించారు. వేడుకలలో భాగంగా విద్యార్థుల ప్రదర్శించినటువంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరింపచేశాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## త్రాగునీటిని పొదుపుగా వాడుకోవాలి

### కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్

*కరీంనగర్ కార్పొరేషన్,ప్రభాతవార్త:*

వేసవి కాలంలో నగర ప్రజలు త్రాగు నీటిని పొదుపుగా వాడుకోవాలని కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ తెలిపారు. కరీంనగర్ లోని పలు డివిజన్లలో బుధవారం రోజు కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ పర్యటించారు. నగరంలోని సప్తగిరి కాలనీ, రాంనగర్, శివనగర్ ప్రాంతాల్లో పర్యటిస్తూ.... నగరపాలక సంస్థ మంచి నీటి సరఫరాను తనిఖీ చేసి పరిశీలించారు. పలు ప్రాంతాల్లో త్రాగు నీటి సరఫరా లో ప్రెషర్ తక్కువగా ఉందని ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదు మేరకు నీటి సరఫరా సమయంలో పలు నివాస గృహాలను సందర్శించి...నీటి సరఫరా అవుతున్న తీరును తనిఖీ చేసి పరిశీలించారు. పలు నివాస గృహాల్లో నల్లాలకు ఆన్ ఆఫ్ లేక వృధాగా నీటిని వదిలేయడంతో పాటు మొటార్లు బిగించి నీటి చౌర్యానికి పాల్పడుతున్న తీరును స్వయంగా పరిశీలించి, అధికారులను చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం రాంనగర్ వాటర్ ట్యాంక్ లో మంచి నీటి సరఫరా విభాగం ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బందితో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. పలు సూచనలు చేస్తూ... అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నగర వ్యాప్తంగా రిజర్వాయర్ల వారిగా విధులు నిర్వర్తించే ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది మంచి నీటి సరఫరా సమయంలో తప్పని సరిగా పర్యవేక్షించాలన్నారు. నీటి సరఫరాను సమయం ప్రకారం సరఫరా చేస్తూ...త్రాగు నీరు సరఫరా సమయంలో కాలనీల్లో నివాస గృహాలను తనిఖీ చేయాలన్నారు. సరఫరా లో ప్రెషర్ సరిగ్గా లేకుంటే వెంటనే తగిన చర్యలు తీస్కోవాలన్నారు. ఏరియాల వారిగా పైపు లైన్ లీకేజీలు ఉంటె వెంటనే అరికట్టాలన్నారు. మోటార్లు బిగించి నీటి చౌర్యానికి పాల్పడుతున్న వారికి జరిమాన విధించాలని ఆదేశించారు. నీటి సరఫరా సమయంలో నల్లా నీరు వృధాగా పోకుండ చర్యలు తీస్కోవాలని ఆదేశించారు. ఎవరైన నల్లాలకు ఆన్ ఆఫ్ బిగించు కోకుండా నీటిని వృధాగా వదిలేసే వారిని గుర్తించాలని అలాంటి వారికి జరిమాన విధించాలని ఆదేశించారు. రిజర్వాయర్ల వారిగా లైన్ మెన్, పిట్టర్లు, ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు. నీటి సరఫరా లో ప్రజలకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీస్కోవాలన్నారు. వాల్స్ లీకేజీలు ఉంటే వెంటనే వాల్స్ రీపేర్ చేయించి సక్రమంగా నీటి సరఫరా చేయాలని కోరారు. నగర ప్రజలు వేసవి కాలంలో నీటిని వృధా చేయకుండ పొదుపుగా వాడుకోవాలని సూచించారు. వృధగా నీరు వదిలేస్తే అలాంటి వారి పై చర్యలు తీస్కుంటామని తెలిపారు. మోటార్లు బిగించి నీటి చౌర్యం కు పాల్పడవద్దని సూచించారు. నివాస గృహాలకు నీరు సరిపోతే నల్లాలు ఆఫ్ చేయాలని, మిగితా గృహాలకు ప్రెషర్ తో నీరు వెల్లేలా సహకరించాలని కోరారు. మానేరు డ్యాంలో రోజు రోజుకు నీటి మట్టం తగ్గుముఖం పడుతుండటంతో ప్రజలు నీటిని వృధా చేయకుండ పొదుపుగా వాడుకొవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులు, లైన్ మెన్ లు, పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

## గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేసి వెంటనే సాగునీరు అందించాలి

**సాగునీరు అందక ఎండిపోయిన వరి,**

**మొక్కజొన్న పంటలను పరిశీలించిన సిపిఐ బృందం**

**ఎండిపోయిన పంటలను అధికారులచె సర్వే చేయించి ఆదుకోవాలని డిమాండ్**

**10 ఏండ్లు అధికారంలో ఉండి రైతులకు అన్యాయం చేసిన బిఆర్ఎస్**

*చిగురుమామిడి, ప్రభాతవార్త:*

అడుగంటిన భూగర్భ జలాలతో సాగునీరు అందక వరి, మొక్కజొన్న పంటలు ఎండిపోతుండడంతో రైతులు విలవిలలాడుతున్నారని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి నాగేల్లి లక్ష్మారెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందే స్వామిలు మండిపడ్డారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని లంబాడిపల్లె, గాగిరెడ్డిపల్లే తదితర గ్రామాల్లో సాగునీరు అందక ఎండిన వరి, మొక్కజొన్న పంటలను బాధిత రైతులతో కలిసి సిపిఐ పార్టీ, రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం రోజున పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడుగంటిన భూగర్భ జలాలతో చేతికి వచ్చే సమయంలో పంటలు ఎండిపోతున్నాయని గౌరవెల్లి ప్రాజెక్టు నీటితో భూములు తడిసేది ఎప్పుడు అంటూ వారు ప్రశ్నించారు. ఎన్నో అప్పులు చేసి పంటలు వేసిన రైతన్నలకు చివరి దశలో పంటలను కాపాడుకునేందుకు భగీరథ ప్రయత్నాలు చేసినా ఫలితం లేదని వారు మండిపడ్డారు. కుర్చీ



వేసుకుని గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేస్తామని ప్రగ్గబాలు పలికిన కేసీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వం 10సంవత్సరాలు అధికారంలో ఉండి గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేయలేక పోయిందని ధ్వజమేత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15నెలలు గడిచినప్పటికీ గౌరవెల్లి ప్రాజెక్టు పనులు ముందుకు సాగకపోవడం పట్ల వారు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం సాగునీరు అందక పంటలు చివరి దశలో ఎండుతుండడంతో రైతులు అప్పుల పాలై తీవ్ర మనోవేదన గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రైతు భరోసా రాక, రైతులకు రుణమాఫీ కాక రైతులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర రవాణా, బీ సి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే స్పందించి చిగురుమామిడి మండలంలో ఎండిపోయిన వరి, మొక్కజొన్న పంటలను వ్యవసాయ శాఖ అధికారులచే సర్వే చేసి వరి పంటకు 40వేలు, మొక్కజొన్న పంటకు 30వేల నష్టపరిహారం అందించాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే గౌరవెల్లి ప్రాజెక్టు పనులను పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని వారు కోరారు. లంబాడిపల్లె గ్రామంలో చేతికొచ్చిన వరి పంట ఎండిపోవడంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన రైతు చందబోయిన బాలయ్యకు 5వేల రూపాయల చెక్కును సిపిఐ పార్టీ మండల కార్యదర్శి నాగేల్లి లక్ష్మారెడ్డి అందజేశారు. రైతులు అధైర్యపడొద్దని సిపిఐ పార్టీ అండగా ఉంటుందని వారు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కాంతాల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు ఎలగందుల రాజయ్య, గోలి బాపురెడ్డి, అందే చిన్నస్వామి, విలాసాగరం అంజయ్య, మంద ఎల్లయ్య, కయ్యం తిరుపతి, కయ్యం వీరన్న, బింగి స్వామి, తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపాలిటీల ఆస్తిపన్నులో మొదటి స్థానంలో జమ్మికుంట, హుజురాబాద్..

### ఇద్దరు కమీషనర్లను అభినందించిన ఉన్నతాధికారులు..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

అటు దేశంలో, ఇటు రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వాల నిబంధనలకు లోబడి ఆస్తిపన్ను సకాలంలో చెల్లిస్తేనే ఆ మున్సిపాలిటీలలో అభివృద్ధి ప్రణాళికలు రూపొందించి, ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించడం కోసం మరో అడుగు ముందుకు వేస్తారు. అక్షరాల ఇక్కడ అదే జరిగింది. కరీంనగర్ జిల్లా జమ్మికుంట, హుజురాబాద్ మున్సిపాలిటీల పరిధిలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను, రెండు మున్సిపాలిటీల పరిధిలో ఈ నెల 31వ తేది వరకు ఎలాంటి నయాపైస బకాయి లేకుండా నూరు శాతం చేయవల్సి ఉంటుంది. అలాంటిది జమ్మికుంట మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్, హుజురాబాద్ మున్సిపల్ కమీషనర్ కె సమ్మయ్యలు తమ తోటి సిబ్బందితో శాస్త్రీయ కోణంలో, ప్రణాళిక బద్ద ంగా ఆస్తి పన్నుల వసూళ్ల కార్యక్రమం అన్ని వార్డులలో ప్రజల సంపూర్ణ సహాకారం తీసుకుంటూ శ్రమించడంతో 19వ తేది బుధవారం మధ్యాహ్నం 1.00 వరకు జమ్మికుంట మున్సిపాలిటీలో నూటికి నూరు శాతం పన్ను వసూళ్లు కాగా, సాయంత్రం 4గంటల వరకు హుజురాబాద్ మున్సిపాలిటీలో నూరు శాతం పన్ను వసూళ్లు పూర్తికావడంతో, ఇంత కాలం కష్టించి పనిచేస్తున్న మున్సిపల్ ఉద్యోగులు విజయకేతనం ఎగురవేసారు. ఆన్‌లైన్‌లో జమ్మికుంట, హుజురాబాద్ మున్సిపాలిటీలు నూరు శాతం ఆస్తిపన్ను వసూళ్లు పూర్తి చేయడంతో రెండు మున్సిపాలిటీలకు స్పెషల్ ఆఫీసర్‌గా జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ ఫోన్ చేసి జమ్మికుంట మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్, హుజురాబాద్ మున్సిపల్ కమీషనర్ సమ్మయ్యలను రెండు మున్సిపాలిటీల మేనేజర్లను, మున్సిపల్ సిబ్బందికి అభినందనలు తెలిపారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో 3కోట్ల 5లక్షల 24వేల రూపాయలకు గాను నూరు శాతం వసూలు అయింది. అలాగే హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలో రెండు కోట్ల 64లక్షల రూపాయలకు గాను నూరు శాతం వసూలు చేయడం జరిగిందని కమీషనర్ కెంసారపు సమ్మయ్య విలేకరుల సమావేశంలో వెల్లడించారు. గత 15రోజుల క్రితం రాష్ట్రంలో హుజురాబాద్ రెండోవ స్థానంలో ఉండగా, ఉద్యోగుల సమిష్టి కృషితో మొదటి స్థానంలో నిలిచిందన్నారు. ఆస్తిపన్నుల వసూళ్లలో మున్సిపాలిటీ పరిధిలోని పోలీస్ శాఖ, కోర్టు బిల్డింగులు, ప్రభుత్వ కార్యాలయాలు పన్ను చెలి ్లంపులో సంపూర్ణంగా సహకరించాయన్నారు. 15ఆర్థిక సంఘం నుండి కేంద్ర ప్రభుత్వం జమ్మికుంట, హుజురాబాద్ మున్సిపాలిటీలకు తక్షణమే నిధులు వచ్చే అవకాశం ఉందని కమీషనర్ మహ్మద్ అయాజ్, కె సమ్మయ్యలు వెల్లడించారు. 100శాతం ఆస్తిపన్ను వసూలు చేసి రాష్ట్రంలోనే హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట, హుజురాబాద్ మున్సిపాలిటీలు ప్రథమ స్థానంలో నిలవడం గర్వకారణమని జమ్మికుంట మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, హుజురాబాద్ మున్సిపల్ తాజా మున్సిపల్ చైర్మన్ గందె రాధిక శ్రీనివాస్, తాజా వైస్ చైర్మన్లు దేశిని స్వప్నకోటి, కొలిపాక నిర్మల శ్రీనివాస్, రెండు మున్సిపాలిటీల మాజీ కౌన్సిలర్లు హర్షం వ్యక్తం చేసి, కమీషనర్లను, సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్లు జి రాజిరెడ్డి, భూపాల్‌రెడ్డి, ఎఈలు నరేష్, సాంబరాజు, టిపివోలు శ్రీధర్, జెఏవో రాజశేఖర్, ఆర్ఐ భాస్కర్, సీనియర్ అసిస్టెంట్ వాణి, కిషన్‌రావు, బోళ్ల సదానందంలతో పాటు వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, సిబ్బంది పలువురు పాల్గొన్నారు.



# బిసిల 42శాతం రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ బిల్లుల ఆమోదం..

### బహుజనులకు రాజ్యాధికారం.. బంగారు బాట.. దేశిని కోటి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

భారతదేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సాదారణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు సబ్బండ వర్గాలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ, రాష్ట్రంలో కులగణన నిర్వహించి, బిసిలకు 42శాతం రిజర్వేషన్ కల్పిస్తూ చట్టసభలో ఆమోదించడం, ఎస్సి వర్గీకరణ బిల్లును అసెంబ్లీ ఆమోదించడం రాష్ట్రంలో బిసిలకు, ఎస్సిలకు బహుజనులకు రాజ్యాధికారం ఇక బంగారు బాటలు వేసినట్లయిందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, దేవస్థానం మాజీ చైర్మన్ దేశిని కోటి, హుజురాబాద్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొలుగూరి సదయ్యలు హర్షం వ్యక్తం చేసారు. బుధవారం కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని మోత్కులగూడెం అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి, ఘనంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పట్టణంలోని గాంధీచౌక్‌లో రాహుల్‌గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర బిసి మంత్రి పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్‌ల చిత్రపటాలకు ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేశిని కోట, మొలుగూరి సదయ్యలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత ్వం తీసుకున్న ఈ చారత్రాత్మకమైన నిర్ణయం వల్ల రేపు విద్యా, ఉద్యోగ నియమాకాల్లో, స్థానిక సంస్థల్లో బిసిలకు 42శాతం రిజర్వేషన్లు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బిసి రిజర్వేషన్ బిల్లు, ఎస్సి వర్గీకరణ బిల్లుకు ఆమోద ముద్ర వేయడం దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డితో పాటు ఆయన మంత్రి వర్గ సహాచరుల సాహోసోపేతమైన నిర్ణయమని దేశిని కోటి వ్యాఖ్యానించారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలకు కట్టుబడి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి బిసిలకు రిజర్వేషన్ల పెంపునకు శక్తివంచన లేకుండా కృషి చేసారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సబ్బండ వర్గాలకు ఇచ్చిన హామీలను తూచ తప్పకుండా అమలు చేస్తుండడం రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాలనకు నిదర్శనం అన్నారు. దేశంలో మన చుట్టు ఉన్న రాష్ట్రాలలో లేనటువంటి రాష్ట్రాలలో అమలు చేస్తూ, ఎస్సి, బిసి, మైనార్టీల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు బడుగు వర్గాల ప్రజలకు ఎంతో దోహదపడుతున్నాయని కోటి, సదయ్యలు అన్నారు. రాష్ట్రంలో లక్షలాది మంది యువత అత్యున్నతమైన చదువులు చదివి ఉద్యోగాలు రాక, వయోపరిమితి దాటిపోతూ నిరాశ, నిస్పృహలకు లోనవుతున్న తరుణంలో కాంగ్రెస్ ప్రభుత్వం 15నెలల కాలంలో 50వేల ఉద్యోగాలను నిరుద్యోగులకు అందించిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి అన్ని వర్గాల ప్రజల నుండి లభిస్తున్న ఆధారణ నుండి ప్రతిపక్ష, రాజకీయ పార్టీలు జీర్ణించుకులేకపోతున్నాయని, వారి ఉనికి కోసం ప్రభుత్వంపై చిల్లర, మల్లర ఆరోపణలు చేస్తూ, రాష్ట్ర ప్రజల ముందు ఇప్పటికే అబాసుపాలైనారని, దేశిని కోటి, సదయ్యలు దుమ్మెతిపోసారు. రాష్ట్ర అసెంబ్లీలో బిసి సంక్షేమ శాఖ మంత్రిగా బిసిల అభ్యర్థి పొన్నం ప్రభాకర్ ఉండడం బిసి వర్గాలకు మరింత మేలు చేకూరిందన్నారు. ఆనాడు పార్లమెంట్‌లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు పెప్పర్ స్ప్రేలు మొహంపై కొట్టి, మానసికంగా కుంగతీసిన రాష్ట్ర సాధనకు కృషి చేసిన పొన్నం ప్రభాకర్ నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో బిసిల కోసం కంకణం కట్టి పాటుపడడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంకరి రమేష్, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్‌రెడ్డి, గూడెపు సారంపాణి, పొనగంటి రాము, బొంగోని వీరన్న, పూదరి రేణుక, పిడుగ భాగ్య, దేశిని సదానందం, సలీంలతో పాటు



పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జన్మదినం సందర్భంగా మొక్కలు నాటిన విద్యార్థిని ప్రణీత

బోయినిపల్లి, ప్రభాత వార్త:

మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేన కార్యక్రమంలో బోయినిపల్లి మండలం తడగొండ గ్రామ మాజీ సర్పంచ్ చిందం రమేష్ చిన్న కుమార్తె ప్రణీత జన్మదినం పురస్కరించుకొని తమ సహచర విద్యార్థులతో కలిసి స్కూల్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... సంతోష్ కుమార్ ప్రారంభించిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమం బాగుందని, పర్యావరణ పరిరక్షణ కోసం అందరూ మొక్కలు నాటాలని, అలాగే మా స్నేహితుల జన్మదినం సందర్భంగా కూడా మొక్కలు నాటలని చెప్పారు. వారు కూడా మొక్కలు నాటి పర్యవరానికి తమ వంతుగా తోడ్పడుతామని తెలిపారు.



# హుజూరాబాద్ వార్త



# బిసి బిల్లు అసెంబ్లీలో ప్రవేశపెట్టడం చారిత్రాత్మక నిర్ణయం

బోయినిపల్లి, ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ గౌడ్ నాయకత్వంలో బిసి బిల్లు అసెంబ్లీలో ప్రవేశపెట్టడం చారిత్రాత్మకమైన నిర్ణయం అని బిసి రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి అతికం రాజశేఖర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొంత కాలంగా బిసి రిజర్వేషన్లపై మాట ఇచ్చిన విధంగానే ప్రభుత్వం రిజర్వేషన్ బిల్లు ప్రవేశ పెట్టడం సంతోషకరమైన విషయం అని అన్నారు. బిసి ల పక్షాన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాకేష్, సురేష్, వంశీ పాల్గొన్నారు.



# సిఏ ఆల్ ఇండియా టాపర్ సిరి కి సన్మానం

### -- రవీంద్ర భారతి లో ఘన సన్మానం

కమలాపూర్, ప్రభాత వార్త:

ఇటీవల వెలువడిన సిఏ ఫలితాల్లో ఆల్ ఇండియా 35వ ర్యాంకు సాధించిన హన్మకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన చేరాల



సిరిని ఉమ్మడి రాష్ట్రాల ఐటి కమిషనర్ జీవన్ లాల్ ఘనంగా సన్మానించారు. హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో ఏర్పాటు చేసిన ఎస్ఆర్ఎఫ్ ఎక్సలెన్స్ అవార్డ్స్ - 2025 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఐటీ కమిషనర్ సిరి ప్రతిభను కొనియాడారు. అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించి భవిష్యత్తులో ఉన్నతంగా ఎదగాలని, మంచి స్థానంలో నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్, ఎస్వీఎస్ విద్యాసంస్థల చైర్మన్ ఎర్రబెల్లి తిరుమల్ రావు, పోపా రాష్ట్ర అధ్యక్షులు శామంతుల శ్రీనివాస్, కేయూ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ చిర్రా రాజు గౌడ్, డబ్ల్యూఈఓ జాతీయ అధ్యక్షులు భద్ర, ఎస్సార్ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు తుమ్మ అమరేష్, ఎస్ఆర్ఎఫ్ అడ్వైజర్ పులికంటి రాజేందర్, ఎస్ఆర్ఎఫ్ బృందం తోట రాజు, శశి, మధు, బాలు, సన్ని పాల్గొన్నారు.

# రేపటి నుంచి పది పరీక్షలు

### -- కమలాపూర్ పరీక్ష సెంటర్ లలో ఏర్పాట్లు పూర్తి

### -- ఎంఈఓ కె. శ్రీధర్

కమలాపూర్, ప్రభాత వార్త:

మార్చి 21, 2025 నుండి ఎస్ఎస్‌సి పరీక్షలు రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభం కానున్నాయి. అందులో భాగంగా కమలాపూర్ మండలంలో నాలుగు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయని మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ కె. శ్రీధర్ తెలిపారు. జడ్పిహెచ్ఎస్ బాయ్స్ హైస్కూల్ కమలాపూర్ నందు 200 మంది విద్యార్థులు, జడ్పిహెచ్ఎస్ గర్ల్స్ హైస్కూల్ కమలాపూర్ నందు 142 మంది విద్యార్థులు, తెలంగాణ మోడల్ స్కూల్ కమలాపూర్ నందు 180 మంది విద్యార్థులు, జడ్పిహెచ్ఎస్ శనిగరం నందు 98 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. మొత్తం విద్యార్థులలో 513 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు చెందినవారు కాగా 280 మంది బాలురు, 233 మంది బాలికలు ఉన్నారు. 107 మంది ప్రైవేట్ పాఠశాలలకు చెందిన వారు. కాగా 58 మంది బాలురు, 49 మంది బాలికలు ఉన్నారు. కాగా పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ కె. శ్రీధర్ సమాచారం ఇచ్చారు.

# దూళికట్ట జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో హెచ్ఎం ఉన్నట్లా లేనట్లా?

**-గాడి తప్పిన విద్యార్థులు**
**-ఎంఈఓ పర్యవేక్షణ చేయడం లేదని ఆరోపణలు**

ప్రభాతవార్త ఎలిగేడు:

ప్రభుత్వ పాఠశాలల్లో క్రమ శిక్షణతో విద్యా బుద్ధులు నేర్పి వారిని ప్రయోజకులుగా తీర్చి దిద్దవలసిన ఉపాధ్యాయులు విద్యా ర్థులను పట్టించుకోక పోవడంతో మార్చి 21న 10వ తరగతి పరీక్షలు రాసి ఉన్నత విద్యను





అభ్యసించడానికి తొలిమెట్టు లాంటి పదవ తరగతి విద్యార్థులు మంగళవారం ధూళికట్ట జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించిన వీడ్కోలు వేడుక అనంతరం డెక్కు పెట్టుకొని డ్యాన్సులు చేస్తూ మద్యం మత్తులో మునిగిపోయారని విశ్వాసనీయ సమాచారం ఉన్నత విద్యాశాఖ ఆదేశాల మేరకు పదవ తరగతి పరీక్ష రాసే విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి వారిని పరీక్షలకు సన్న ద్ధము చేయవలసిన ఉపాధ్యాయులు పర్య వేక్షి ంచవలసిన ఎంఈఓ పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు తూతూ మంత్రంగా ప్రత్యేక తరగతులు నిర్వహించి చూసి చూడనట్లు వ్యవహరించారని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి విషయం తెలిసి ప్రభాతవార్త విలేకరి అడగగా సమాజ ఉద్ధరణ చేసే తపన ఉన్న వాడిలాగా సమాజం యువత ఇలా చెడిపో తుందని ఆ పాఠశాల ప్రధానోపాధా ్యయుడు పొంతన లేని సమా ధానం ఇవ్వడం కోస మెరుపు మార్చి 21న పదవ తరగతి పరీక్షలు ఉండగా విద్యార్థులకు సలహాలు సూచనలు ఇవ్వవలసిన ఉపాధ్యాయులు బుధవారం 10వ తరగతి విద్యార్థులు ఎందుకు రాలేదు అన్న కారణాలు తెలుసుకొని వారిని పాఠశాలకు రప్పించి పరీక్షలపై వారికున్న భయాన్ని తొలగించి సన్నద్ధం చేయవలసిన ఉపా ధ్యాయులు ఆఫీస్ రూమ్ లో సెల్లులు చూసుకుంటూ కా లం గడుపు తు న్నారు వేళల్లో జీ తాలు తీసు కుంటూ తమ వృ త్తికి న్యాయం చేయ డంలో



ఉ పాధ్యా యులు నిరక్ష ్యం చేస్తు న్నారని పేరు చెప్పని కొంత మంది విద్యా ర్థుల తల్లి దండ్రులు వాపోయారు విద్యా ర్థులు తాగిన మందు కాటన్ కూడా పాఠ శాల ఆవరణం నుండి తొలగిం చలేనంత బిజీ ఉన్న ఉపాధ్యాయుల తీరుపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు ఈ విషయమై డివో మాధవిని వివరణ కోరగా ఇలాంటివి జరగకుండా చర్యలు తీసుకుంటానని తెలిపారు

# గోదావరిఖనిలో సెంట్రల్ లైబ్రరీని నిర్మించాలి

గోదావరిఖని, ప్రభాతవార్త:



నిరుద్యోగ యువత ప్రభుత్వ ఉద్యోగాలకు సన్నద్ధం కావడానికి గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో సింగరేణి సంస్థ సెంట్రల్ లైబ్రరీని నిర్మించాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఎఐవైఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపురి సూర్య డిమాండ్ చేశారు. బుధవారం పవర్ హౌస్ కాలనీలో ఉన్న జిల్లా గ్రంథాలయాన్ని ఎఐవైఎఫ్ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడున్న నిరుద్యోగ యువతతో గ్రంథాలయంలో ఎదురవుతున్న సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంతానికి చెందిన వేలాది మంది నిరుద్యోగ యువత ప్రభుత్వ ఉద్యోగాలకు సన్నద్ధమవుతున్న వారికి సరిపడే వసతులతో కూడిన లైబ్రరీ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం అరకొర వసతులతో సింగరేణి క్వార్టర్లో అద్దె ప్రాతిపదికన లైబ్రరీ నడుస్తుందని, దీన్ని బట్టే ప్రభుత్వానికి, సింగరేణి సంస్థకు నిరుద్యోగ యువత పట్ల ఎంత చిత్తశుద్ధి ఉందో కనబడుతుందని అన్నారు. రామగుండం ఎమ్మెల్యే, ఆర్జీ 1 జీఎం చొరవ తీసుకొని వెంటనే సింగరేణి సిఎస్ఆర్ నిధుల నుండి ఈ ప్రాంతంలో సెంట్రల్ లైబ్రరీ నిర్మించాలని, లేనిపక్షంలో నిరుద్యోగ యువతతో జీఎం కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి సురేందర్, రాణవేణి సుధీర్ కుమార్, పోతరాజు నాగరాజు, వినయ్, సాయి పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

జూలపల్లి,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర శాసనసభలో ఎస్సీ వర్గీరణకు చట్టబద్ధత, 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లులకు ఏకగ్రీవ ఆమోదం తెలిపిన శుభ సందర్భంగా పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ఆదేశాల మేరకు పెద్దపల్లి నియోజకవర్గంలోని జూలపల్లి మండల కేంద్రంలో బుధవారం రోజున కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు బీసీ,ఎస్సీ సంఘాల నాయకులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి,ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కి,పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో దూళికట్ట సింగిల్ విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాల్ రావు,జూలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గండు సంజీవ్,జూలపల్లి మాజీ సర్పంచ్ దారబోయిన నర్సింగ్ యాదవ్,లోక జలపతి రెడ్డి,గొట్టిముక్కల రవీందర్ రెడ్డి,కొమ్మ పోచాలు,బండి స్వామి, సిరికొండ కొమురయ్య,అమరగాని లింగయ్య గౌడ్,మానుమండ్ల శ్రీనివాస్,కందుకూరి అంజయ్య



కొండ్ర సంతోష్,కోరవు సంపత్, వేల్పుల లింగయ్య,ముమ్మాడి రవి, పెసర స్వామి,బొట్ల వెంకటేష్ జనప తిరుపతి,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంబరాలు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాత వార్త:

42శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లుకు రాష్ట్ర శాసన సభలో ఆమోదం , ఎస్సీ వర్గీకరణకు చట్టభద్రత కల్పిస్తూ బిల్లు ఆమోదం చేయడంతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి సమాజంలో ఉన్న అసమానతలను తొలగించి అందరికీ సమాన అవకాశాలు కల్పించారని, ముఖ్యమంత్రికి, మంత్రులకు నాయకులకు కృతజ్ఞతలు తెలి పారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు గోపగాను సారయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజనవేనా సదయ్య శివరామ కృష్ణ ఎండి మునీర్ ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు ఉన్నారు



# ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదంపై సంబరాలు

ప్రభాతవార్త ఎలిగేడు:



తెలంగాణ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఏకగ్రీ వంగా ఆమోదం పొందడంపై ఎమ్మార్పీ ఎస్ అధ్య క్షుడు మం దకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు బుధవారం ఎలిగేడు మండల ఎం ఆర్పిఎస్ ఆధ్వర్యంలో డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి స్వీట్లను పంపిణీ చేశారు 30 ఏళ్ల ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదానికి సహకరించిన అన్ని రాజకీయ పార్టీలకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బాసంపల్లి శ్రీనివాస్ ఉపాధ్యక్షుడు మల్లారపు మహేందర్ బాసంపెల్లి వినోద్ మాజీ సర్పంచ్ రాచర్ల కొండయ్య న్యతరి పోచయ్య కవంపల్లి బాపయ్య జల్లి రమేష్ లక్ష ్మణ్ కొండయ్య అంజయ్య మనోహర్ బీసీ నాయకులు దేవరాజు కట్ల ప్రకాష్ ఓసి నాయకుడు వెంకట్రావు పాల్గొన్నారు

# పెద్దపల్లి వార్త



## మున్నూరు కాపు ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



సుల్తానాబాద్ మున్నూరు కాపు ఆధ్వర్యంలో పట్టణంలోని రెండోవ వార్డు పోచమ్మ వీధి ప్రజలతో ఉగాది ముందు సాంప్రదాయంగా నిర్వహించే పోచమ్మ భోనాల సందర్భంగా డబ్బు చప్పుళ్లతో ఉదయాన్నే నెత్తిన బోనం ఎత్తుకొని పోచమ్మ దేవాలయానికి వెళ్లి పోచమ్మ తల్లికి మొక్కలు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి ్మ రాజమల్లు వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ మాట్లాడుతూ పోచమ్మ తల్లి దీవెనలతో గ్రామ ప్రజలు అందరూ సంతోషంగా ఉండాలని అన్ని వర్గాల ప్రజలకు ఆయా రంగాలలో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కందునూరి పోచయ్య, కందునూరి ముత్యాలు,కందునూరి సంజీవ్,ఆకుల కొమురయ్య, దేశెట్టి లింగమూర్తి,వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలకు 96.26 శాతం విద్యార్థులు హాజరు

ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

జిల్లాలో బుధవారం జరిగిన ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షకు 96.26 శాతం విద్యార్థులు హాజరు కావడం జరిగిందని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం కెమిస్ట్రీ / కామర్స్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని, ఈ పరీక్షకు 4984 మంది హాజరు కావాల్సి ఉండగా, 4798 మంది హాజరు కాగా, 186 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, 96.2 శాతం హాజరు నమోదు కావడం జరిగిందని, పరీక్ష ప్రశాంతంగా జరిగిందని తెలిపారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంబరాలు

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లుకు రాష్ట్ర శాసన సభలో ఆమోదం , ఎస్సీ వర్గీకరణకు చట్టభద్రత కల్పిస్తూ బిల్లు ఆమోదం చేయడంతో పట్టణంలోని స్థానిక చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి సమాజంలో ఉన్న అసమానతలను తొలగించి అందరికీ సమాన అవకాశాలు కల్పించారని , ముఖ్యమంత్రికి, మంత్రులకు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మండల అధ్యక్షులు చిలుక సతీష్ బాబు, పన్నాల రాములు, చింతల రాజు, ఎండి రఫీక్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ఆర్జీ I ఆడిట్ డిపార్ట్మెంట్లో అన్యువల్ ఇంక్రిమెంట్

గోదావరిఖని, ప్రభాతవార్త:

ఆర్జీ 1, 2, 3, భూపాలపల్లి ఏరియాలకు చెందిన సుమారు 16 వేల మంది ఎన్సిడబ్ల్యూఎ ఉద్యోగుల 2024-25 సంవత్సరంకు సంబంధించిన అన్యువల్ ఇంక్రిమెంట్స్ను సింగరేణి ఆర్జీ 1 ఆడిట్ డిపార్ట్మెంట్లో చేస్తున్నట్లు ఆర్జీ రీజియన్ ఇంటర్నల్ ఆడిట్ ఫైనాన్స్ మెనేజర్ మోహన్ రావు తెలిపారు. అన్యువల్ ఇంక్రిమెంట్లను త్వరితగతిన ఖచ్చితత్వంతో టీం వర్క్గా చేయటం జరుగుతుందని తెలిపారు. అన్యువల్ ఇంక్రిమెంట్ కోసం ఆడిట్ అధికారులు, సుమారు 20 మంది క్లరికల్ సిబ్బంది పాల్గొనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ మెనేజర్ విద్యా మాధవి, మణిదీప్, ఆడిట్ డిపార్ట్మెంట్ క్లరికల్ స్టాఫ్ పాల్గొన్నారు.

# వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు

డాక్టర్. గడ్డం సుమన్.ఎమ్.డి (ఏ వై యూ)



**గంగాధర.. ప్రభాతవార్త** వేసవికాలంలో అధిక ఉష్ణోగ్రత వేడి గాలుల కారణంగా వడదెబ్బ సన్ స్టోక్ డిహైడ్రేషన్ సమస్యలు సర్వసాధారణం ఈ వేసవిలో ఎండలు అధికంగా ఉండే అవకాశాలు ఉన్నాయి ఈ వేసవిలో 39 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత ఉండే అవకాశాలు ఉన్నాయి అందువలన ప్రజలందరూ తగు జాగ్రత్తలు పాటించాలి అధిక ఉష్ణోగ్రతలు వేడిగాలుల వల్ల వడదెబ్బ సర్వసాధారణం తీవ్రమైన తలనొప్పి నాలుక తడి అరిపోవడం శరీర ఉష్ణోగ్రత పెరగడం నాడీ వేగంగా కొట్టుకోవడం వాంతులు విరోచనాలు పాక్షి కంగా లేదా పూర్తిగా అపస్మారక స్థితికి చేరుట వడదెబ్బకు గురైన వ్యక్తిని త్వరగా నీడ గల ప్రదేశానికి చేర్చాలి శరీరాన్ని తడి గుడ్డతో తుడవాలి వడదెబ్బ తగిలిన వ్యక్తికి కలిపిన చల్లని ఒఆర్ఎస్ కొబ్బరినీళ్లు గ్లూకోస్ వంటివి ఇవ్వాలి పదమ చికిత్స చేసిన వెంటనే ఏమాత్రం ఆలస్యం చేయకుండా దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు తరలించాలిమార్చి నుండి జూన్ నెలలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశాలు ఉన్నవి కాబట్టి ఉదయం 11 గంటల నుండి 4 గంటల వరకు అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లకూడదు తప్పని పరిస్థితిలో ఎందుకు వెళ్లాల్సివస్తే ఛత్రి టోపీ తలపగా తప్పనిసరిగా ధరించాలి తెల్లని నోలు వస్త్రాలు ధరించాలి కొబ్బరి నిరు ఇతర ద్రవ పదార్థాలు వీలై ్ననతా ఎక్కువగా తీసుకోవ్నఅధిక ఉష్ణోగ్రత వల్ల సూర్యుని నుండి వచ్చే యువి రైయాస్ అతిలో నీలలోహిత కిరణాలుతొ క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఉన్నాయి ఎక్కువ గా అతి నీల లోహిత కిరణాలు యూవీ రెయస్ గురి అయినప్పుడు అవి చర్మంలోని కాణ ్నలోనికి డిఎన్ఎ ను పాడుచేస్తుంది. ఇలా ఎక్కువగా సమయం కి గురి కావడం వల్ల కడుపులోని చర్మం కణాల పెరుగుదల మొదలైన క్యాన్సర్ కు కారణం అవుతాయి

# చొప్పదండి వార్త



## కొండ గట్టుఅంజన్న సేవలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి

మల్యాల, ప్రభాతవార్త



నూతనంగా ఎన్నికైన పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి బుధవారం ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారిని దర్శించుకున్నారు, ఈ సందర్భంగా ఆయన ఎన్నికలకు ముందు స్వామివారి సన్నిధిలో కట్టిన ముడుపులను చెల్లించుకున్నారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ అంజన్న దయ వల్లనే తాను గెలిచానని, ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు, అంతే కాకుండా తనను గెలిపించిన పట్ట బద్రులందరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు,

## అంగన్వాడి ఆయాలకు టీచర్లుగా పదోన్నతి

చొప్పదండి ప్రభాతవార్త,



గంగాధర ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఆయాలుగా విధులను నిర్వర్తిస్తున్న వారికి టీచర్లుగా పదోన్నతి కల్పిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులను విడుదల చేయగా జిల్లా అధికారి అందజేశారు. ఉపాధ్యాయులుగా ఎన్నికైన వారు గంగాధర ఇన్చార్జి సిడిపిఓ కు జైనింగ్ లెటర్లను అందజేశారు ఈమెరకు చొప్పదండి పట్టణం లోని అంగన్వాడి ఆయాలు గుండేటిలావణ్య, సుద్దాల సుశీల గంగాధర లోని తాళ్ల అరుణ కట్టు బూత్కూరుకు చెందిన గ సి కంటి రజిత రాగంపేట గ్రామానికి చెందిన ఎండి నజీమా లో అంగన్వాడి సెంటర్లలో ఆయాలుగా విధులను నిర్వర్తించగా వారికి అదనపు విద్యార్హతలు ఉన్నందున ప్రభుత్వం టీచర్లుగా నియామకం చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిఉత్తర్వులను విడుదల చేయగా జిల్లా అధికారి నియామకపు పత్రాలను అందజేశారు. అనంతరం గంగాధర మండల కేంద్రంలోని ఐసిడిఎస్ ప్రాజెక్టులో ఎంపికైన ఉపాధ్యాయులు బుధవారం తమ జైనింగ్ లెటర్లను అందజేశారు. ఈ సందర్భంగా ఉన్నతాధికారులు మాట్లాడుతూ నిబంధన మేరకు విధులను నిర్వర్తించాలని వారికి సూచించారు.

## వంద శాతం పన్నులు వసూలు చేయాలి

మున్సిపల్ కమిషనర్ నాగరాజు



**చొప్పదండి ప్రభాతవార్త,** మున్సిపల్ సిబ్బంది వంద శాతంపన్నులను తప్పకుండా వసూలు చేయాలని మున్సిపల్ కమిషనర్ నాగరాజు సిబ్బందికి సూచించారు ఈ మేరకు మున్సిపల్ కార్యాలయంలో తన సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంటి పన్ను నీటి పన్ను ఇతరాత్ర పన్నులన్నీ 100!! తప్పకుండా వసూలు చేసేందుకు మున్సిపల్ సిబ్బంది కృషి చేయాలని కోరారు. పన్నులు కట్టని వారికి మున్సిపల్ చట్టం ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. సకాలంలో అన్ని రకాల పన్నులను ప్రజలు చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి తోడ్పాటును అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ప్రశాంత్ కుమార్ పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాస్ పథకం కోసం దరఖాస్తు చేసుకోండి

యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నల్లాల అఖిల్.



**చొప్పదండి ప్రభాతవార్త,**చొప్పదండి మండలంలోని నిరుద్యోగ యువత యువ రాజీవ్ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నల్లాల అఖిల్ అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల కార్పొరేషన్ల ద్వారా రూ. 6 కోట్లతో రాజీవ్ యువ వికాస పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం కేటాయించడం హర్షనీయమని వెల్లడించారు. ఈ పథకం ద్వారా దాదాపు 5 లక్షల మందికి ఒక్కొక్కరికి రూ.3 లక్షల స్వయం ఉపాధి కోసం ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. మండలంలోని నిరుద్యోగ యువత ఈ పథకం కొరకు దరఖాస్తులు చేసుకోవాలని నల్లాల అఖిల్ కోరారు.

## పది విద్యార్థులకు సరస్వతి మాత అనుగ్రహం

చొప్పదండి ప్రభాతవార్త,





పదో తరగతి వార్షిక పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులందరికీ జ్ఞాన సరస్వతి మాత అనుగ్రహం తప్పకుండా కలుగుతుందని జ్ఞాన సరస్వతి ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి శ్రీ భాష్యం నవ్య కుమార్ అన్నారు ఈ మేరకు ఈనెల 21 నుండి 10వ తరగతి వార్షిక పరీక్షలు ఉన్నందున రాష్ట్రంలోని విద్యార్థులందరూ మంచి ఫలితాలను సాధించాలని జ్ఞాన సరస్వతి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులకు అందరికీ అమ్మవారి కరుణ కటాక్షాలు తప్పకుండా ఉంటాయని ఆశీర్వచనాలను అందజేశారు ఉపాధ్యాయుల తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే దిశగా పదో తరగతి విద్యార్థులు తప్పకుండా కృషి చేయాలని సూచిస్తూ విద్యార్థులను దీవించారు విద్యార్థులు ఉత్తీర్ణతను సాధించిన తర్వాత చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో అమ్మవారికి పూజా కార్యక్రమాలను నిర్వహించుకొని ఆశీర్వచనాలను పొందాలని దీవించారు

## మాదాపూర్ గ్రామంలో పొలం బాట

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త** కోరుట్ల రూరల్ సెక్షన్ పరిధిలోని మాదాపూర్ గ్రామంలో మెట్పల్లి డిఈ గంగారం ఆధ్వర్యంలో పొలం బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు విద్యుత్ ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు, విద్యుత్ మోటార్లకు కెపాసిటర్ల వినియోగం వల్ల లాభాలను, ఆటోమేటిక్ స్టార్టర్ల వల్ల జరిగే నష్టాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ మాజీ సర్పంచ్ రాజేశం, గ్రామ రైతులు విద్యుత్ శాఖ ఏడిఈ ఆంజనేయ రావు, ఏఈ భూక్య శ్రీనివాస్, లైన్ ఇన్స్పెక్టర్ దేవరాజు, లైన్మెన్ కుమారస్వామి,విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పట్ల పాలాభిషేకం

మల్యాల, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బీసీ రిజర్వేషన్ బిల్లు తోపాటు ఎస్సీ వర్గీకరణ బిల్లు శాసన సభలో ఆమోదించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటాలను బుధవారం మండల కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు, అంతేకాకుండా , యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించగా,ఎంఆర్పిఎస్ నాయకులు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు

## సూరపల్లి సుజాత ను కలిసిన నాయకుడు

**చొప్పదండి ప్రభాతవార్త,** రాష్ట్ర విద్యా కమిషన్ సలహాదారులు శాతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్ సురపల్లి సుజాతను పలువురు నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానం చేశారు ఈ మేరకు మండల పరిధిలోని రాగంపేట గ్రామానికి చెందిన గసికంటి సోనియా కుమార్ దంపతులు ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ కరీంనగర్ బిఎస్ఎన్ఎల్ సిఎన్ గణేష్ ఉత్తమ సామాజిక సేవ పురస్కార్ అవార్డు గ్రహీత గజ్జల అశోక్ కుక్కల శ్రీనివాస్ తదితరులు కలసి ఘనంగా సన్మానం చేశారు సూరపల్లి సుజాత సమాజానికి అందిస్తున్న సేవలు ఏమని వారు పేర్కొన్నారు



# సొసైటీల ద్వారానే వరి ధాన్యం కొనుగోళ్లు జరపాలి

**- ప్రభుత్వ విప్‌కు సొసైటీ చైర్మన్ల వినతి**

వేములవాడ, ప్రభాతవార్త.



సొసైటీల ద్వారానే వరి ధాన్యం కొనుగోళ్లు జరపాలని సొసైటీ చైర్మన్లు, పాలక వర్గ సభ్యులు కోరారు. వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను వారు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు సంఘాల ద్వారా న్యాయం జరుగుతుందని, అవినీతికి తావు లేకుండా వరి ధాన్యం కొనుగోళ్లు జరిగాయని, వరి ధాన్యం కొనుగోళ్లు 15 సంవత్సరాలుగా సహకార సంఘాలు కొనుగోలు చేస్తున్నాయని అన్నారు. 2010 సంవత్సరంలో అప్పటి మంత్రి శ్రీధర్‌బాబు, ఎంపీ పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవతో సహకార సంఘాల ద్వారా కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేశారని, అప్పటి నుంచి ఇప్పటి వరకు సంఘాల ద్వారా వరి ధాన్యం కొనోగలు చేస్తున్నామని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇతర ఏజెన్సీలతో వరి ధాన్యం కొనుగోలు చేయిస్తారని తమ దృష్టికి వచ్చిందని, ఏజెన్సీల ద్వారా వరి ధాన్యం కొనుగోలు జరగకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఫ్యాక్స్ చైర్మన్, కెడిసిసి బ్యాంక్ డైరెక్టర్లు ఏనుగు తిరుపతి రెడ్డి, వివిధ మండలాల చైర్మన్‌లు బండ నర్సయ్య, కృష్ణ రెడ్డి, భాస్కర్ గౌడ్, బండి దేవదాస్, సల్మాన్ రెడ్డి, రేగుల పాటి కృష్ణదేవ రావు, రాంమోహన్ రావు, తిప్పని శ్రీనివాస్ తదితరులున్నారు.

# II, 33వ డివిజన్‌లో సందర్శించిన అదనపు కలెక్టర్

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండం నగరంలోని 11వ డివిజన్, 33వ డివిజన్‌లో బుధవారం అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణ శ్రీ విస్తృతంగా పర్యటించారు. ఆయా డివిజన్లలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థను అదనపు కలెక్టర్ పరిశీలించి ప్రమాదకరంగా ఉన్న మ్యాన్ హోల్స్ ను వెంటనే సరి చేయాలని అధికారులకు అదనపు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. గతంలో నిర్మించిన రోడ్డుపై గల మ్యాన్ హోల్స్ లోపలికి కుగిపోయి పిచ్చి మొక్కలు పెరగకుండా మ్యాన్ హోల్స్ పై కప్పులను సరిచేయాలని అన్నారు. గోదావరిఖని లోని ప్రశాంత్ నగర్ లోని మల్కాపూర్ చెరువును అదనపు కలెక్టర్ పరిశీలించారు. చెరువుకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కల నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మల్కాపూర్ చెరువు అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ రామగుండం పోలీస్ కమిషనర్ ను కలిసి ఆస్తి పన్ను వసూలు పై చర్చించారు. ఈ కార్యక్రమంలో రామగుండం కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ వెంకటస్వామి, ఈఈ రామణ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయానికి బోర్డు కరువు

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండల తహశీల్దార్ కార్యాలయానికి బోర్డు కరువయ్యింది. తహశీల్దార్ కార్యాలయానికి బోర్డు లేకపోవడంతో బయట నుంచి చూసిన వారికి అది ఏ కార్యాలయంలో అసలు ఎవరికీ అర్థం కాని పరిస్థితి నెలకొంది. అనేక రకాల పనుల నిమిత్తం మండలానికి చెందిన ప్రజలు రోజులో చాలా మంది తహశీల్దార్ కార్యాల యానికి వస్తుంటారు. ఈ క్రమంలో తహశీల్దార్ కార్యాలయం ఎక్కడ ఉందో తెలుసుకోవడానికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. తహశీల్దార్ కార్యాలయానికి సమీపంలో ఉన్నప్పటికీని అక్కడ ఎలాంటి బోర్డు లేకపోవడంతో అది తహశీల్దార్ కార్యాలయమేనా అనే గంధరగోళంలో ప్రజలు ఉంటున్నారు. ఎప్పుడూ ఏదో ఒక పని నిమిత్తం తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లే వారికైతే అది తహశీల్దార్ కార్యాలయం అని తెలిసినప్పటికీ కొత్తగా కార్యాలయానికి వచ్చే వారు మాత్రం ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇప్పటికైనా తహశీల్దార్ కార్యాలయానికి బోర్డు ఏర్పాటు చేస్తే కొత్తగా వచ్చే వారికి అది తహశీల్దార్ కార్యాలయం అని తెలుస్తుందని, వెంటనే బోర్డు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## స్విమ్మింగ్ పూల్ పున:ప్రారంభం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

సింగరేణి ఆర్జీ2 ఏరియా సిఇఆర్ క్లబ్‌లో ఉన్న స్విమ్మింగ్ పూల్‌ను ఏరియా ఎస్ఓటూజిఎం ఎం.రాముడు బుధవారం రిబ్బన్ కట్ చేసి పున:ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ స్విమ్మింగ్ పూల్‌ను ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు వినియోగించుకోవాలని అన్నారు. వేసవి కాలంలో పిల్లలకు, పెద్ద వారికి స్విమ్మింగ్ చేయడం వల్ల శారీరకంగా, మానసికంగా ఎంతో ఉల్లాసంగా ఉంటుందని, స్విమ్మింగ్ చేయడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, నిమ్ ఇన్‌ఛార్జి ఎస్‌డిఎం హుస్సైనీ, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మహిపాల్, ఏరియాసెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, సివిల్ ఇఇ వినయ్ సాగర్, స్పోర్ట్స్ సూపర్ వైజర్ నరేందర్ రెడ్డి తదితరులున్నారు.



## బిల్లుల ఆమోదంపై కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

ప్రభాతవార్త ఎలిగేడు:



తెలంగాణ శాసనసభలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లు ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించే బిల్లులకు ఏకగ్రీవంగా ఆమోదం పొందడంపై బుధవారం పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరిపి సీట్లను పంపిణీ చేశారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే విజయ రమణారావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో మెజార్టీ జనాభా ఉన్న విద్యా రాజకీయ ఉద్యోగ రంగాల్లో వాటాకు తగ్గ ప్రాతినిధ్యం బీసీలకు లేదని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీ కులగలను చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ వర్తించే బిల్లును తేవడం చారిత్రక నిర్ణయం అన్నారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్ రెడ్డి నాయకుల కోరు కంటి వెంకటేశ్వరరావు కొండ తిరుపతి గౌడ్ పరుశరాములు గౌడ్ అమ్ముల రమేష్ బూర్ల సత్యం మాజీ సింగిల్ విండో చైర్మన్ నరహరి సుధాకర్ రెడ్డి రామచందర్ రెడ్డి పుల్లారావు వెంకటేష్ గౌడ్ విక్రమ్ మహేందర్ సంపత్ లతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఉచిత పశు వైద్య శిబిరం

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం కుమ్మరి కుంట గ్రామంలో బుధవారం రోజున వ్యవసాయ మార్కెట్ కమిటీ జూలపల్లి వారి ఆధ్వ ర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఇట్టి శిబిరానికి గొర్రెలు,మేకలకు 567,బర్రెలు 67, 934 పశువులకు,36 మంది పాడి రైతులకు మందులు పంపిణీ చేశారని పశు వైద్యాధికారి ఆజారుద్దీన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొమ్మ పోశాలు,పాలకవర్గ సభ్యులు కందుకూరి అంజయ్య,పొన్నం రమేష్,గంగిపల్లి చుక్కయ్య,శంకరయ్య, సంతోష్, స్వామి,శ్రీకాంత్,మార్కెట్ కమిటీ కార్యదర్శి సయ్యద్ అమిత్ అలీ,పాడి రైతులు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## రాజన్నను దర్శించుకున్న బిజెపి ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆల యాన్ని బిజెపి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి కుటుంబ సమేతంగా బుధ వారం దర్శించు కున్నారు. ముందుగా ఆలయ అర్చ కులు, వేద పండితులు స్వస్తితో ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వామివారికి కోడె మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం స్వామివారికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి దర్శనం తరువాత అర్చకులు ఆశీర్వదించగా ఆలయ ఏఈఓ బ్రహ్మన్నగారి శ్రీనివాస్ లడ్డూ ప్రసాదం అందజేశారు. ఆయన వెంట బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, జిల్లా అధ్యక్షుడు గోపి, బిజెపి నాయకులు, కార్యకర్తలున్నారు.

## చెరువుల్లో నీరు నింపాలని తహశీల్దార్‌కు వినతి

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండల కేంద్రంలోని మల్కపేట రిజర్వాయర్ నుంచి చెరువులకు నీళ్ల నింపడానికి కాలువలు పూర్తి కానందున వాటిని పూర్తి చేసి చెరువులకు నీరు నింపాలని తహశీల్దార్‌కు బిజెపి మండల అధ్యక్షుడు మిర్యాలకర్ బాలాజీ ఆధ్వర్యంలో బుధవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదరి ్శ బైరగోని సురేష్ గౌడ్, జిల్లా కార్యదర్శి జింక వెంకటి, మాజీ మండల అధ్యక్షుడు గొట్టే రామచంద్ర, బిజెపి ఉపాధ్యక్షులు చింతల పరశురాం, చర్లపల్లి వామన్, కోశాధికారి వెంకటేశం, బొల్లారం తిరుపతి, బిజెవైఎం మండల అధ్యక్షులు జితేందర్ రెడ్డి, బూత్ అధ్యక్షులు షామిశెట్టి నాగరాజు, బోయిని నర్సయ్య, యశోద రాజు, పొన్నం మహేష్, కదర్ల వికాస్, లంబ వేణు, గుగులోతు సాగర్, శ్రీను, జప రాములు తదితరులున్నారు.

## సుల్తాన్పూర్‌లో రాజస్థాన్ ప్రజాప్రతినిధుల పర్యటన

ప్రభాతవార్త ఎలిగేడు:

జాతీయ అవార్డు పొందిన ఎలిగేడు మండలం సుల్తాన్పూర్ గ్రామాన్ని బుధవారం రాజస్థాన్ ప్రజాప్రతినిధుల బృందం పర్యటించి గ్రామంలో జరిగిన అభివృద్ధిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు గ్రామంలో పచ్చదనం పరిసరాల పరిశుభ్రత చెట్లను నాటి వాటిని పర్యవేక్షి ంచిన తీరు తడి చెత్త పొడి చెత్త ద్వారా సెగ్రికేషన్ షెడ్యూలలో ఎరువుల తయారీ విధానం సుల్తానాపూర్ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో కూరగాయల సాగు పై ఉపాధ్యాయులను అధికారులను అడిగి తెలుసుకున్నారు అనంతరం గ్రామపంచాయతీలో అభివృద్ధి పర్యవేక్షణ పై అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గ్రామ అభివృద్ధిని వివరించారు ఈ కార్యక్రమంలో డిపిఓ వీర బుచ్చయ్య మాజీ సర్పంచి హర్షణ పెల్లి వెంకటేశ్వరరావు ఎంపీడీవోలు భాస్కరరావు దివ్యదర్శనరావు ఎలిగేడు జూలపల్లి సుల్తానాబాద్ ఎంపీ వోలు హరీష్ హుస్సేన్ అనిల్ రెడ్డి సమ్మిరెడ్డి డిటిఎమ్ సురేందర్ లతోపాటు ఉపాధ్యాయులు పంచాయతీ కార్యదర్శులు ఉపాధ్యాయులు సిబ్బంది పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు



# ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకొండి

**సేవా అధ్యక్షురాలు**

రామగిరి ప్రభాతవార్త:



సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు నైపుణ్యాభివృద్ధి శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకొని, ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకోవాలని రామగుండం3 ఏరియా సేవా అధ్యక్షురాలు అలివేణి సుధాకం ్రావు అన్నారు. బుధవారం లద్నాపూర్ గ్రామంలోని సేవా భవన్ నందు సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత టైలరింగ్ శిక్షణా తరగతులను సేవా అధ్యక్షురాలు సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల కుటుంబ సభ్యుల కోసమే కాకుండా, పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువత కోసం కూడా ఎన్నో నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తోందని, ఈ ఉచిత శిక్షణను సద్విని యోగం చేసుకొని, నైపుణ్యాన్ని సంపాదించి, ఉపాధి అవకాశాలను మెరుగుపరచు కోవాలని అన్నారు. గతంలో శిక్షణ పొందిన చాలా మంది మహిళలు, ప్రస్తుతం స్వయం ఉపాధి పొం దుతూ, ఆర్థికంగా బలోపేతం అవుతున్నారని అన్నారు. కార్యక్ర ్మంలో సేవా కార్యదర్శి మల్లే శ్వరి, సంయుక్త కార్యదర్శి ఉమాదేవి, శిక్షకురాలు స్వప్న, అభ్యర్థులు పాల్గొన్నారు.




## అసమర్థ పాలనకు నిదర్శనం ఈ బడ్జెట్

**మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు**

మంథని ప్రభాతవార్త:



కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన రెండో బడ్జెట్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసమర్థ పాలనకు నిదర్శనమని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ తీవ్రంగా విమర్శించారు. ఎన్నికల ముందు వంద రోజుల్లో అమలు చేస్తామన్న ఆరు గారంటీలను తుంగలో తొక్కి కాంగ్రెస్ కార్యకర్తల జేబులు నింపడానికి ప్రజాధనం దుర్వినియోగం చేయడానికి బడ్జెట్ లో కేటాయింపులు చేయడం సిగ్గు చేటన్నారు. వంద రోజుల్లో అమలు చేస్తామని హామీ ఇచ్చిన ఆరు గ్యా రంటీలను 500 రోజులైనా అమలు చేయకపోగా అందులో పేర్కొన్న అంశాలను తప్పుదారి పట్టించే ప్రక్రియకు ప్రభుత్వం కుట్రలు చేస్తోందన్నారు. రూ. 2 లక్షల 90 వేల కోట్ల బడ్జెట్ ప్రవేశ పెట్టిన గత సంవత్స రంలోనే రూ. 70 వేల కోట్ల లోటుందని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే ప్రకటించి ఇప్పుడు రూ. 3 లక్షల 5 వేల కోట్లకు ఎలా పెంచారని ఆయన అన్నారు . తెలంగాణ అక్కాచెల్లెళ్లకు ప్రతినెలా ఇస్తా అన్న రూ. 2500 కు బడ్జెట్ లో కేటాయింపులు ఎందుకు చేపట్టలేదని ప్రశ్నించారు.

## ఇసుక, మట్టి తీసుకునేందుకు అనుమతులు తప్పనిసరి

**- ముత్తారం ఆర్ఐ శ్రీధర్**

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలంలో ఇసుక, మట్టి తీసుకునేందుకు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని ఆర్ఐ శ్రీధర్ సూచించారు. మండలంలోని ఖమ్మంపల్లి పంచాయతీ కార్యాలయంలో బుధవారం ట్రాక్టర్ యాజమానులకు ఇసుక, మట్టి తరలింపుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రజల అవసరాల నిమిత్తం ఉచితంగా ఇసుకను తీసేందుకు అనుమతులు వచ్చాయని, అయితే మండలంలోని ముత్తారం, ఓడేడు గ్రామాల వద్ద మాత్రమే మానేరు నుంచి ఇసుక తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన నిర్ణీత సమయంలోనే ఇసుకను తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా మట్టి అవసరమున్న వారు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజబాబు, పంచాయతీ కార్యదర్శి భద్రు, ట్రాక్టర్ యాజమానులు, ప్రజలు పాల్గొన్నారు.

## ముత్తారం సీనియర్ అసిస్టెంట్‌గా సందీప్ రెడ్డి

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండల తహశీల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్‌గా సందీప్ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహించిన భవానీ ప్రసాద్ జూలపల్లి మండలానికి ఆర్ఐగా బదిలీ కాగా, ఆయన స్థానంలో సీనియర్ అసిస్టెంట్‌గా సందీప్ రెడ్డి విధుల్లో చేరారు. విధుల్లో చేరిన సీనియర్ అసిస్టెంట్ సందీప్ రెడ్డిని కార్యాలయ సిబ్బంది అభినందించారు.

## ఆధార్ కార్డు తరహాలో రైతు గుర్తింపు కార్డు

ఓదెల ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు గుర్తింపు కార్డు ల జారీ కార్యక్రమం లో భాగంగా ఓదెల మండలం లోని కొలనూరు రెవెన్యూ గ్రామం పైలెట్ గ్రామం గా ఎంపిక కావడం జరిగింది రాష్ట్రంలో 5 గ్రామాలు పైలెట్ గ్రామాలు గా ఎంపిక అయ్యాయి ఇందులో భాగంగా బుధవారం కోలనూర్ రైతు వేదిక లో రైతు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆది రెడ్డి పాల్గొని వారు మాట్లాడుతూ ప్రతి రైతు కి ఆధార్ కార్డు తరహాలో " రైతు గుర్తింపు కార్డు" జారీ కి కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టారని ఈ కార్డు ద్వారా రైతు కి సంబంధించి పూర్తి వివరాలు కార్డు పోర్టల్ లో నమోదు చేయడం ద్వారా 24 గం.లో రైతు గుర్తింపు కార్డు జారీ కావడం జరుగుతుంది అన్నారు. భవిష్యత్ లో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు రైతు గుర్తింపు కార్డు అవసరం అవుతాయి అని అన్నారు. రాష్ట్రం లో 5 గ్రామాలకు గానూ కోలనూర్ గ్రామం ఎంపిక కావడం అభినందనీయం అని అన్నారు. కొలనూర్ రెవెన్యూ గ్రామ రైతు సోదరులు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి నీ సంప్రదించి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి భాస్కర్ , వ్యవసాయ విస్తరణ అధికారి రాకేష్ , రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నుల పంపిణీ

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలంలోని అడవీ శ్రీరాంపూర్ జడ్పిహెచ్ఎస్ పాఠశాలకు చెందిన 1990 బ్యాచ్‌కు పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో పరీక్షలు రాయనున్న పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులను అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఓదెలు అభినందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు భూపల్లి మొగిలి, సుదాటి రవీందర్ రావు, సంపత్ రావు, గూట్ల సత్యనారాయణ, చింతం సదయ్య, పింగిలి రవీందర్ రెడ్డి, రామగిరి రవీందర్ తదితరులున్నారు.

## సేవలందించిన నిరుద్యోగికి జీతం చెల్లించాలి

జూలపల్లి,ప్రభాతవార్త:

తపాలశాఖ కు సేవలందించిన నిరుద్యోగి అమరగాని శ్రీకాంత్ కు జీతం వచ్చేలా చూడాలని తహసీల్దార్ స్వర్ణలత కు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జూలపల్లితాజా మాజీ ఉపసర్పంచ్ కొప్పుల మహేష్ మాట్లాడుతూ తపాలశాఖ కు ఏ బి పి ఎం గా సేవలను అందించిన అమరగాని శ్రీకాంత్ కు జీతం చెల్లించకుండానే విధుల నుండి తొలగించడం దారుణమన్నారు.అనంతరం తపాలశాఖ ఇన్స్పెక్టర్ అఫ్ పోస్ట్ నరేష్‌ని ఫోన్ లో సంప్రదించగా అయన అందుబాటులోకి రాలేదు.సబ్ పోస్ట్ మాస్టర్ రమణ రెడ్డి ని ఫోన్ లో సంప్రదించగా అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే శ్రీకాంత్ కు జీతం వచ్చేలా చేస్తామని తెలియజేశారు.ఇక్కడ మేరుగు రమేష్,నాడెం శ్రీధర్,కోరే శ్రీనివాస్,గడ్డం సంతోష్,అమరగాని సాయి పాల్గొన్నారు.

## టిబిజికెఎస్ వికెపి గని ఫిట్ కమిటీ పరిచయం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని వికెపి గని టిబిజికెఎస్ ఫిట్ కమిటీని గని ఏజెంట్ నెహ్రూ, మెనేజర్ రవి కిరణ్‌లకు యూనియన్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్ బుధవారం పరిచయం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యలపై టిబిజికెఎస్ సింగరేణి యాజమాన్యం దృష్టికి తీసుకెళ్తుందని, అంతేగాకుండా బొగ్గు ఉత్పత్తి, రక్షణ విషయంలో కూడా యూనియన్ సహకరిస్తుందని అన్నారు. టిబిజికెఎస్ గని ఫిట్ కమిటీ గని అభివృద్ధిలో ఎప్పటికప్పుడు భాగస్వామిగా ఉంటూ కార్మిక సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తుందని, కమిటీకి అధికారులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ సభ్యులు రవితేజ, మల్లేష్ నాయక్, శ్రీనివాస్, వెంకటస్వామి, అడ్వైజరీ కమిటీ సభ్యులు బిక్షపతి, ఫిట్ సెక్రటరీ వెంకటేశం, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ శ్రావణ్, ట్రెజరర్ మనోజ్, రిలే డి ఇన్‌చార్జ్ రాంచరణ్, సాగర్, వినోద్, అజయ్, రంజిత్, శ్రీధర్, వెంకటేశ్వర్లు, శంకర్, సతీష్, జీవన్ తదితరులున్నారు.

## ఆరెందా పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యాధికారి

మంథని రూరల్ ప్రభాతవార్త:



జడ్పిహెచ్ఎస్ ఆరెందా పాఠశాలను బుధవారం జిల్లా విద్యాధికారి డి,మాధవి సందర్శించారు. పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల గురించి పలు సూచనలు చేశారు. విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని సూచించారు పరీక్ష సమయంలో ఎలాంటి భయాందోళనకు గురి కావదని చూచించారు. ఎంపీపీఎస్ ఆరెందా పాఠశాలను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## లారీ ఢీకొని గాయపడ్డ శంకర్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలం నాగేపల్లి గ్రామానికి చెందిన రాచకొండ శంకర్ తాడిచర్ల ఏ ఎమ్ ఆర్ కంపెనీలో ఆపరేటర్ గా పని చేస్తున్నాడు. ఇటివల డ్యూటీ కి వెళ్తున్న సమయంలో రామయ్య పల్లె స్టేజ్ వద్ద ఇసుక లారీ ఢీకొని తీవ్ర గాయాలయ్యాయి,హాస్పటల్ చికిత్స పొందిన అనంతరం నాగేపల్లి గ్రామంలో విశ్రాంతి తీసుకుంటున్న రాచకొండ శంకర్ ను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ బుధవారం రోజు పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ధైర్యంగా ఉండమని కుటుంబ సభ్యులకు భరోసా మరోసారి.

# విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

**జిల్లా విద్యాధికారి రాము**

**గొల్లపల్లి ప్రభాతవార్త :**

పదవతరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసి అత్యుత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా విద్యాధికారి రాము కోరారు. గొల్లపల్లి మండలంలోని మల్లన్న పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథిగా జగిత్యాల జిల్లా విద్యాధికారి రాము హాజరయ్యారు. పరీక్ష రాయబోయే విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూవిద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ లక్ష్య సాధన దిశగా కష్టపడి భవిష్యత్తులో అత్యున్నత స్థానాన్ని చేరుకోవాలని విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మండల విద్యాధికారి బూస జమునా దేవి, సెక్టోరల్ అధికారులు చిప్ప సత్యనారాయణ, కొక్కుల రాజేష్, పాఠశాల ఉపాధ్యాయులు అమర్ నాథ్ రెడ్డి, కరుణాకర్, సుధాకర్, రాజేశం, హరికృష్ణ, సత్య, రవీందర్,




బాలచంద్రుడు, కుమారస్వామి, చంద్రశేఖర్, శరత్ చందర్, విజయ, స్రవంతి, నందయ్య, రాజ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుకలు

**గొల్లపల్లి ప్రభాతవార్త :**



గొల్లపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు) లో బుధవారం పదో తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. విద్యార్థులు నృత్యాలతో ఆటపాటలతో అలరించారు. ఈ సందర్భంగా 10 వ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు వీడ్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రధానోపాధ్యాయురాలు అనిత మాట్లాడుతూ పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించడం పరీక్ష విధానం మెలకువలపై అవగాహన కల్పించారు. అనంతరం ఉపాధ్యాయులకు విద్యార్థులు శాలువాలతో సత్కరించారు. అత్యధిక మార్కులు సాధించి ఉపాధ్యాయులు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని విద్యార్థులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకులు సంబరాలు

**పెగడపల్లి, ప్రభాతవార్త:**



మండల కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ నాయకులు సంబరాలు నిర్వహించారు. అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు, బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం తెలిపినందుకు సంతోషంతో టపాకాయలు పేల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు సంధి మల్లారెడ్డి తడగొం,డ రాజు బండారి శ్రీనివాస్ , నాయకులు పూసాల తిరుపతి, కడారి తిరు పతి, ల్యగలమర్రి మాజీ ఎంపిటిసి మందపల్లి అంజయ్య, బతికపల్లి మాజీ ఎంపీటీసీ ఎలగొండ కృష్ణ హరి, మండల యూత్ అధ్యక్షులు పురుషోత్తం అనిల్ గౌడ్ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి కొండం మధుసూదన్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తడగొండ తిరుపతి, టౌన్ అధ్యక్షులు చాట్ల ప్రశాంత్, టౌన్ యూత్ అధ్యక్షులు వడ్లూరి ప్రవీణ్, సీనియర్ నాయకులు అమిరిశెట్టి మల్లారెడ్డి, చెట్ల కిషన్, గర్వంద రమేష్ గౌడ్, తౌటు గంగాధర్ ,ధనియాల సురేష్, బాలే అంజయ్య ,మోదుంపల్లి అంజయ్య, దీకొండ మహేందర్ సుంకే దుర్గాప్రసాద్ , కుంటాల లక్ష్మి రాజాం, చెట్ల రాజు బొమ్మన దయాకర్, సేవాదల్ నాయకులు ఐల్నేని వంశీ యూత్ నాయకులు కుంచ రాజేందర్ ,కల్లేపల్లి రాజు, నీరటి రాజ్ కుమార్, తడగొండ ప్రభుదాస్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పంపిణీ

**ధర్మపురి- ప్రభాతవార్త:**



ధర్మపురి మండల కేంద్రంతోపాటు మండలంలోని తుమ్మెనాల గ్రామంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 10 వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు ధర్మపురి కి చెందిన కొరిడె కిరణ్ కుమార్ బుధవారం పరీక్ష ప్యాడ్స్, పెన్నులను పంపిణీ చేశాడు. రెండు రోజుల్లో 10వ తరగతి పరీక్షలు నిర్వహిస్తుండగా, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే కొందరు పేద విద్యార్థులకు ఇట్టి పరీక్ష ప్యాడ్స్ ఉపయోగపడతాయని భావించి పంపిణీ చేసినట్లు కిరణ్ కుమార్ తెలిపారు .

## యువత గంజాయికి దూరంగా ఉండాలి

**సీఐ వెంకటేశ్వర్లు**

**చందుర్తి మార్చి 19 ప్రభాతవార్త:**

గ్రామీణ యువత గంజాయికి దూరంగా ఉండాలని,గంజాయి నిర్మూలనపై పోలీస్ శాఖ ఉక్కు పాదం మోపుతుందని చందుర్తి సిఐ,వెంకటేశ్వర్లు అన్నారు,చందుర్తి సర్కిల్ కార్యాలయంలో గంజాయి కేసులో నిందితులకు బుధవారం సీఐ వెంకటేశ్వర్లు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి కేసుల్లో నిందితులు తమ నేర ప్రవృత్తిని మార్చుకొని సత్ప్రవర్తనతో మెలగాలని కోరారు. లేనిచో పీడి యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. గతంలో గంజాయి కేసుల్లో నిందితులుగా ఉన్న పాత నేరస్థులపై నిరంతరం నిఘా ఉంటుందని తెలిపారు జిల్లాలో గంజాయి నియంత్రణకు జిల్లా ఎస్పీ నేతృత్వంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, గంజాయి సేవించిన, రవాణా చేసి క్రయ,విక్రయాలు కొనసాగించిన కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో చందుర్తి ఎస్సై అంజయ్య, ప్రొఫెషనరీ ఎస్సై అనిల్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఎమ్మార్పీఎస్ నాయకులు సంబరాలు

**చందుర్తి మార్చి 19 ప్రభాతవార్త:**

ఎస్సీ వర్గీకరణ పై రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన చేయడాన్ని హర్షిస్తూ ఎమ్మార్పీఎస్ నాయకులు బుధవారం చందుర్తి మండల కేంద్రంలో సంబరాలు జరుపుకున్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల పోరాట ఫలితంగా ఎస్సీ వర్గీకరణ పై రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది శాతం రిజర్వేషన్లు ప్రకటించిందని ఈ సందర్భంగా మందకృష్ణ చిత్రపటానికి పలాభిషేకం చేశారు. స్థానిక సంస్థలు ఎన్నికల్లో, ఉద్యోగ నియామకాలు ఈ వర్గీకరణ పరిగణలోకి తీసుకొని నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు శంకరయ్య, ప్రధాన కార్యదర్శి లింగంపల్లి బాబు, నాయకులు దుమ్ము అంజయ్య, కొమ్ము రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం, మంత్రి ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

**ఓదెల ప్రభాతవార్త:**

ఓదెల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు బిసి, ఎస్సీ కుల సంఘాలు కలిసి బాణాసంచా కాల్చి అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుకు పాలాభిషేకం చేసినారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ఎస్సీ వర్గీకరణ,బిసి కులగనన ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న తరుణంలో తెలంగాణ రాష్ట్ర శాసనసభలో ఎస్సీ వర్గీరణకు చట్టబద్ధత మరియు 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లులకు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన శుభ సందర్భంగా పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఆదేశాల మేరకు పెద్దపల్లి నియోజకవర్గంలోని ఓదెల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు బీసీ, ఎస్సీ సంఘాల నాయకులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి సహచర మంత్రివర్గానికి మండల పార్టీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు అలాగే కొలనూరు గ్రామంలో పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండేటి ఐలయ్య యాదవు ఆధ్వర్యంలో ముఖ్య మంత్రి,మంత్రులకు పెద్దపెల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావుకు పాలాభిషేకం చేసినారు కాంగ్రెస్ పార్టీ ఓదెల మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీకట్ల మ్యొండయ్య మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ మాజీ వైస్ ఎంపీపీలు మాజీ ఎంపిటిసిలు బోడకుంట చిన్నస్వామి బోడకుంట శంకర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పశ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్ పడాల రాజు బైరి రవి బొంగోని శ్రీనివాస్ గౌడ్,రాచర్ల రాకేష్ మీనుగు సంతోష్ గడిగొప్పుల నరేష్ కొంద్ర లక్ష్మణ్ రేగుల సదానందం తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీసీ, ఎస్సీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పెరుకపల్లి పాఠశాలకు ప్యాడ్స్ పంపిణి

**ధర్మారం ప్రభాతవార్త:**



ధర్మారం మండలం లో ఈ రోజున ధర్మారంలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పెర్కపల్లి స్కూల్‌కి ధర్మారం ఎంఈఓ ప్రభాకర్ విన్నపం మెరకు వారి స్కూల్ పదిమంది పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ పెన్ను లు ఎం ఈ ఓ ప్రభాకర్ కి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్ ప్రెసిడెంట్ తలమక్కి రవీందర్ శెట్టిలయన్ సభ్యులు కొత్త మోహన్ మరియు కిడ్స్ స్కూల్ కరస్పాండ్ బి మహేందర్,పాల్గొన్నారు. లయన్ క్లబ్ కి ఎంఈఓ ప్రభాకర్,ప్రత్యేక ధన్యవాదాలుతెలపడం జరిగింది.

## ఇఫ్తార్ విందుపై సమావేశం

**చందుర్తి మార్చ్ 19 ప్రభాతవార్త:**



రంజాన్ పండుగను పురస్కరించుకొని ఇఫ్తార్ విందు ఏర్పాట్లపై చందుర్తి మండల కేంద్రంలో తాహ సిల్దార్ కార్యాలయంలో బుధవారం తాహసిల్దార్ శ్రీనివాస్ ముస్లిం మత పెద్దలతో సమావేశం ఏర్పాటు చేశారు, ప్రభుత్వం అధికారికంగా ఇఫ్తార్ విందును ఏర్పాటు చేస్తుండగా ఈ విందు ఏర్పాట్లపై మండలంలో ముస్లింలతో తాహసిల్దార్ కార్యాలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమంలో ఆర్ ఐ లు శ్రీనివాస్, మహేందర్, వివిధ గ్రామాల ముస్లింలు పాల్గొన్నారు.

# జిల్లా జైలు ను సందర్శించిన సీపీ

*కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:*

భద్రత సమీక్ష సమావేశంలో భాగంగా కరీంనగర్ జిల్లా జైలు సిపి గౌస్ ఆలం సందర్శించారు. కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారి జిల్లా జైలుకు రావడంతో జైలు పర్యవేక్షణ అధికారి ఘన స్వాగతం పలికారు. అనంతరం జిల్లా జైల్లోని అన్ని బ్యారెకులను సిపి



గౌసేలం స్వయంగా పరిశీలించారు. జైలు ఆవరణలోని క్యాంటీన్ గార్డెనింగ్ లను పరిశీలించి జైలు సిబ్బందిని అభినందించారు. జైల్లోని స్టీల్ కర్మాగారం, అగర్బత్తుల తయారీ కేంద్రం, ఫినాయిల్ తయారీ యూనిట్లను పరిశీలించి సిబ్బందిని అభినందించారు. ఖైదీలకు అందుతున్న వసతులపై అడిగి తెలుసుకున్నారు.పెట్రోల్ బంకులలో పనితీరు బాగా జరుగుతుందని అధికారులను అభినందించారు.ఈ కార్యక్రమంలో వసుందర యాదవ్, ట్రైని ఐ పి ఎస్, జైల్ పర్యవేక్షణ అధికారి జి. విజయ డేని , జైల్ మెడికల్ ఆఫీసర్ వేణుగోపాల్, జైలర్ పి శ్రీనివాస్, రమేష్, డిప్యూటీ జైలర్స్ ఏ శ్రీనివాసరెడ్డి, ఎస్ సుధాకర్ రెడ్డి, ఎల్ రమేష్, అజయ్ చారి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో పోషణ్ మేళా

*తిమ్మాపూర్, ప్రభాత వార్త:*

ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా ప్రోగ్రాంలో భాగంగా ఇన్సిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తిమ్మాపూర్ మండలం పర్లపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్, ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు బుధవారం పోషన్ మేళా కార్యక్రమం నిర్వహించి



విద్యార్థులకు పోషకాహారం గురించి వివరించారు. సూక్ష్మ పోషకాలలో భాగమైన అయోడిన్ లోపంద్వారా యుక్తవయస్సు మహిళల్లో థైరాయిడ్,గాయిటర్ వంటి రుగ్మతలు వస్తాయని పిల్లల్లో మందబుద్ధి శారీరక ఎదుగుదల లోపిస్తుందని తెలిపారు. అయోడిన్ ఉన్న ఆహార పదార్థాలు, పాలు, పాలపదర్థాలు,అయోడైజ్డ్ ఉప్పు, చేపలు, రొయ్యలు, కూరగాయలు, నాణ్యమైన పౌష్టిక ఆహారం తీసుకోవాలని వివరించారు. అనంతరం అయోడిన్, పోషకాహారం పైన ఆటల పోటీలు క్విజ్ నిర్వహించి ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈకార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ ప్రిన్సిపల్ దేవా శంకర్, ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపల్ మంజుల, ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ సంస్థ కరీంనగర్ జిల్లా కోఆర్డినేటర్ మిట్టపల్లి లిటిల్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, సంస్థ అవుట్ రీచ్ వర్కర్స్ మోనిక, ఎల్లదాస్, నవీన్, స్వాతి, మమత, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవార్ల దయతో గెలిచాను

## కరీంనగర్ కు రుణపడి ఉంటా

## పట్టభద్రుల సమస్యల పరిష్కారం కోసం నిరంతర కృషిచేస్తా

## పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి

*కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:*

కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి బుధవారం కరీంనగర్ లోని మహాశక్తి దేవాలయ అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ ముగ్గురు కొలువైన దివ్య క్షేత్రం మహాశక్తి అమ్మవార్ల దయ, దీవెనలతో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించానని,కరీంనగర్ కు రుణపడి ఉంటానని తెలిపారు. ముఖ్యంగా తన విజయం కోసం అహర్నిశలు కృషిచేసిన బిజెపి నాయకులు, కార్యకర్తలు, వివిధ క్షేత్రాల బాధ్యులు, పట్టభద్రులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఎమ్మెల్సీగా తన బాధ్యతను నెరవేర్చడానికి తగిన కార్యాచరణ తో ముందు కొనసాగుతానని అన్నారు. పట్టభద్రుల సమస్యల పరిష్కారం కోసం శాసన మండలిలో గళం విప్పుతానని, వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతర కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్,మాజీ కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్, బండ రమణారెడ్డి, నరహరి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ అమలుపై సంబరాలు..

*మానకొండూర్, ప్రభాతవార్త :*

కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో ఎస్సీ వర్గీకరణ అమలు పై శాసనసభలో ప్రవేశపెట్టిన సందర్భంగా బుధవారం మానకొండూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు కొంద్ర సురేష్, అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో టపాసులు పేర్చి, సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా కొంద్ర సురేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని ఇచ్చిన మాట కు కట్టుబడి శాసనసభలో అమలు చేయడం జరిగిందన్నారు. ఎస్సీ వర్గీకరణ పై గత ప్రభుత్వం ఏనాడు పట్టించుకోలేదన్నారు. ఎస్సీ వర్గీక రణ అమలు బిల్లుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాన కొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి మాదిగ బిడ్డలంతా రుణపడి ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి కొంద్ర సంపత్, మాజీ మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మోదంపల్లి నరసయ్య, ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు రామంచ మల్లయ్య, కాంగ్రెస్ నాయకులు రామగిరి రాజు, ఆరెపల్లి సుమన్, మోదం పల్లి అనిల్, గుపాల జగదీష్, మోదంపల్లి వికాస్, రవి, సునందు రాజకుమార్ శ్రీనివాస్, నాగరాజు, దిలీప్ అనిల్,రాజు,సాయి,మధు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా వీడ్కోలు సమావేశం..

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ అందజేత..

*మానకొండూర్, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని వెల్ది గ్రామ ప్రభుత్వ హైస్కూల్లో పదోవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ పాములు సౌజన్య భర్త పాముల సతీష్ స్మారక అర్థం పదవ తరగతి విద్యార్థులకు 43 మందికి పరీక్ష ప్యాడ్లు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్పర్సన్ పాముల సౌజన్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.. పదోతరగతి పరీక్ష ఫలితాలలో విద్యార్థులంతా వంద శాతం ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలని తెలిపారు. క్రమశిక్షణ, అంకితభావం ఉన్నత లక్ష్యాలను సాధిం చేందుకు విద్యార్థులకు దోహదపడతాయన్నారు. చదువుకున్న వ్యక్తిని సమాజంలో గొప్పగా గౌరవిస్తుందన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు శంకరయ్య, అంజయ్య, వనజ, సురేఖ, గోవర్ధన్, వెంకటేశ్వర్లు, మజహర్, వనిత, శ్రీనివాస్, శంకరమ్మ, వెంకటేశ్వర్లు, హరిప్రియ ,విద్యార్థులు పాల్గొన్నారు...



# 23న మాజీ మంత్రి కేటీఆర్ పర్యటఎమ్మెల్యే గంగుల కమలాకర్

*కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:*

ఈనెల 23న కరీంనగర్ లో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటించనున్నట్లు ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తెలిపారు..బుధవారం కరీంనగర్ నియోజకవర్గంలోని ముఖ్య నాయకుల సమావేశాన్ని మాజీ మంత్రి, కరీంనగర్ శాసనసభ్యుడు గంగుల కమలాకర్ అధ్యక్షతన, క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరీంనగర్ కు ఈనెల 23వ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ఈ సమావేశానికి హాజరుకానున్నారని తెలిపారు.ఈ సమావేశంలో ఏప్రిల్ 27వ తేదీన బిఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలపై వారు హాజరై దిశా నిర్దేశం చేస్తారని తెలిపారు. నియోజకవర్గంలోని కార్యకర్తలు అందరూ ఈ



సమావేశానికి హాజరై విజయవంతం చేయాల్సిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు,మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు,బిఆర్ఎస్ పార్టీ నగర శాఖ అధ్యక్షుడు చల్ల హరి శంకర్, కరీంనగర్ మండల పార్టీ అధ్యక్షుడు శ్యాంసుందర్ రెడ్డి, కొత్తపల్లి మండల శాఖ అధ్యక్షుడు కాసరపు శ్రీనివాస్ గౌడ్, కొత్తపెల్లి మున్సిపల్ మాజీ చైర్మన్ రుద్రరాజు,బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి..

*మానకొండూర్,ప్రభాతవార్త:*

మండల పరిధిలోని లక్ష్మీ పూర్ గ్రామంలో తాండ్ర దేవయ్య (54) అనే వ్యక్తికి ప్రమాదవశాత్తు ఇంటి పైన విద్యుత్ షాక్ కు గురై మృతి చెందినట్లు మానకొండూరు సిఐ లక్ష్మీనారాయణ మంగళవారం తెలిపారు. సిఐ తెలిపిన వివరాల ప్రకారం.. లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన తాండ్ర దేవయ్య తన ఇంటిపై ఉన్న ప్లాస్టిక్ పరదలు తీయడానికి ఇంటి పైకి వెళ్ళగా ప్రమాదవశాత్తు ఇంటి పైన ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. మృతుడి దేవయ్య తండ్రి తాండ్ర మల్లయ్య నెల రోజుల క్రితమే మృతిచెందాడు. తండ్రి, కొడుకు ఇద్దరు నెల రోజుల్లో మృతి చెందడంతో కుటుంబ సభ్యుల రోదనలు పలువురిని కంటతడి పెట్టించాయి. మృతుడు దేవయ్య కూలి పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. మృతుడికి భార్య స్వరూప, ఇద్దరు కుమారులు ఉన్నారు. పెళ్లి కావలసిన కూతురు ఉంది. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# భగవతి, ఆర్విన్ ట్రీలో పదవ తరగతి విడ్కోలు వేడుకలు

*కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:*

కరీంనగర్ భగవతి, ఆర్విన్ ట్రీ పాఠశాలలలో పదవతరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. పాఠశాలల చైర్మెన్ బి. రమణరావు జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం రమణరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా జీవితంలో ఉన్నతస్థాయిని చేరుకోవాలంటే ఎన్నో ఒడిదోడుకులను ఎదుర్కోవలసి ఉంటుందన్నారు. మానవ సంబంద బాందవ్యాలు చాలా ముఖ్యమని, అందరికి ఆరోగ్యం పట్ల అవగాహనతో మంచి అలవాట్లతో మెదలాలని తెలిపారు.ఈ సంవత్సరం పదవతరగతి విద్యార్థులు త్వరలో రాయబోవు పరీక్షలలో మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షి ంచారు. భవిష్యత్తులో ప్రతి విద్యార్థి చక్కని స్థానంలో నిలవాలని కోరుకున్నారు. విద్యార్థులు కూడా తమ పాఠశాల అనుభవాలను, అనుభూతులను చక్కగా పంచుకున్నారు. చివరిగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.



# గూడూరులో ఎస్ఎస్సి పరీక్షాకేంద్రాలు మూడు

## 14 పాఠశాలల నుండి 510 మంది విద్యార్థులు

*గూడూరు, మార్చి 19, ప్రభాతవార్త*

ఈనెల 21 నుండి ఎస్ఎస్సి వార్షిక పరీక్షల సందడి మొదలు కానుంది. ఇప్పటికే ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు జరుగుతుండగా అవి ఈనెల 20తో ముగియనున్నాయి. మండలంలోని నాలుగు కళాశాలలకు చెందిన ఇంటర్ విద్యార్థులు స్థానిక జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో ఈనెల 5 నుండి పరీక్షలు రాస్తున్నారు. ఇంటర్మీడియట్ పరీక్షలు ముగిసిన తెల్లవారి నుండే ఎస్ఎస్సి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. మండలంలోని వివిధ యాజమాన్యాల కింద నడుస్తున్న 14 ఉన్నత పాఠశాలలకు చెందిన 510 మంది విద్యార్థులు ఈ సంవత్సరం ఎస్ఎస్సి వార్షిక పరీక్షలకు హాజరు కానున్నారు. ఇందుకొరకు మండల కేంద్రంలో మూడు పరీక్షా కేంద్రాలు నిర్వహించనున్నారు. గూడూరులోని బాలుర ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల, చంద్రగూడెం ప్రాంతంలోని గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమోన్నత పాఠశాలలు పరీక్షా కేంద్రాలుగా కొనసాగనున్నాయి. ఈ మూడు పాఠశాలలకు చెందిన ఎస్ఎస్సి విద్యార్థులతో పాటు తీగలవేణి, అయోధ్యాపురం, మచ్చర్ల, పొనుగోడు జెడ్పీ ఉన్నత పాఠశాలలు, దామరవంచ గిరిజన గురుకులం, బ్రాహ్మణపల్లి కెజిబివి, మర్రిమిట్ట ఎంజెపి పాఠశాల, గూడూరు, సీతానాగారం, మట్టెవాడ గిరిజన ఆశ్రమోన్నత పాఠశాలలు, స్థానిక అరవింద విద్యాలయంతో కలిసి మొత్తం 14 విద్యాలయాల నుండి 510 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు. ఇందులో 244 మంది బాలురు కాగా 266 మంది బాలికలు ఉన్నట్లు అధికారుల ద్వారా తెలిసింది. పరీక్షా కేంద్రాలుగా గుర్తించిన మూడు పాఠశాలల్లో నెలకొని ఉన్న వసతి సౌకర్యాలను ఇప్పటికే స్థానిక రెవెన్యూ అధికారులు పరిశీలించారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని పరీక్షా కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. గ్రామపంచాయతి ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు చేపడుతున్నారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో ముందు జాగ్రత్త చర్యగా పోలీసులు 163 సెక్షన్ అమలు చేయనున్నారు. ఇదిలా ఉండగా పరీక్షా కేంద్రాల్లో ఇన్విజిలేటర్లుగా విధులు నిర్వహించనున్న వారి తుది జాబితా కూడా బుధవారం నాటికి పూర్తి చేసినట్లు తెలిసింది. గూడూరు బాలుర ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో సిఎస్‌గా పిజి హెచ్ఎం కె శ్రీనివాస్, డిఓగా జుంకీలాల్, బాలికల ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో సిఎస్‌గా ఆ పాఠశాల హెచ్ఎం సుజాత, డిఓగా వి సాంబయ్య, చంద్రుగూడెం గిరిజన బాలికల ఎహెచ్ఎస్ పరీక్షా కేంద్రంలో సిఎస్‌గా పి వీరస్వామి, డిఓగా బి భద్రులాల్‌లను అధికారులు నియమించినట్లు తెలిసింది.



## క్రమశిక్షణతోనే ఉన్నత శిఖరాలు చేరుతారు

*కేసముద్రం, మార్చి 19, ప్రభాతవార్త*

క్రమశిక్షణతో విద్యనభ్యసించి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినప్పుడే ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని కేసముద్రం ఎమ్మీఓ కాలేరు యాదగిరి అన్నారు. మండలంలోని పెనుగొండ ఉన్నత పాఠశాలలో బుధవారం ఎస్ఎస్సి విద్యార్థులకు ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి పాఠశాల విద్యార్థికి ఎస్ఎస్సి విద్య మరచిపోలేనిదన్నారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులకు వార్షిక పరీక్షలకు హాజరు కాబోతున్న ఎస్ఎస్సి విద్యార్థులకు దిశానిర్దేశం చేసారు. ఈ సందర్భంగా ఎస్ఎస్సి విద్యార్థులకు కేసముద్రం లయన్స్‌క్లబ్ వారి ఆధ్వర్యంలో పరీక్షా సమాగ్రిని అందజేసారు. వీడ్కోలు సమావేశంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలో పాఠశాల ఇంచార్జి హెచ్ఎం అంజయ్యతో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అదేవిధంగా తొమ్మిది మాసాలుగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో ఉన్న భారతీయ సంతతికి చెందిన అమెరికా వ్యోమగామి సునీతా విలియమ్స్ బుధవారం సురక్షితంగా భూమిపైకి చేరుకోవడన్ని హర్షిస్తూ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు చప్పట్లతో శుభాకాంక్షలు తెలిపారు.



## గత బడ్జెట్‌కి కొనసాగింపు

**- డాక్టర్ తిరునహరి శేషు**

*ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 19 ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 3.04 లక్షల కోట్ల రూపాయలతో ప్రవేశపెట్టిన బడ్జెట్ గత బడ్జెట్ కి కొనసాగింపుగానే కనపడుతుందని డాక్టర్ తిరునహరి శేషు అన్నారు. ఆర్థిక మంత్రి అభివృద్ధి సంక్షేమం జోడు గుర్రాల లాంటివని చెప్పినా బడ్జెట్ లో సంక్షేమానికి పెద్ద పీట వేసినట్లుగా కనిపిస్తుంది. వివిధ సామాజిక వర్గాల సంక్షేమానికి 72 వేల కోట్ల రూపాయలు ఆరు గ్యారెంటీలకు 56 వేల కోట్ల రూపాయలు కేటాయించారు ఈ రెండు పద్దులకే బడ్జెట్ లో లక్ష 28 వేల కోట్ల రూపాయలను కేటాయించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణానికి 11,600 కోట్లు రాజీవ్ యువ వికాసం పథకానికి 6000 కోట్ల రూపాయల కేటాయింపులే బడ్జెట్ లో కొత్త కేటాయింపులు. విద్యారంగానికి అదనంగా 2000 కోట్ల రూపాయలను కేటాయించటం నిరాశపరిచింది మహిళలకు నెలకి 2500, వృద్ధాప్య పెన్షన్లను నాలుగువేల రూపాయలకు పెంపు ప్రస్తావన బడ్జెట్ లో లేకపోవటం శోచనీయం.



## హాస్టల్ లో మెరుగైన సౌకర్యాలు ఉండాలి... కలెక్టర్ ప్రావీణ్య.

*.ప్రభాతవార్త సుబేదారి:*

హాస్టల్ లో విద్యార్థులకు సౌకర్యాలు మెరుగ్గా ఉండేలా చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. బుధవారం హనుమకొండ నయీమ్ నగర్ లోని బీసీ సంక్షేమ హాస్టల్ ను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా హాస్టల్లో విద్యార్థులు ఎంతమంది ఉన్నారు, సౌకర్యాలు ఎలా ఉన్నాయని బీసీ సంక్షేమ అధికారి రామ్ రెడ్డి, హాస్టల్ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వంట గదిలో విద్యార్థుల కోసం తయారుచేసిన భోజనాన్ని తనిఖీ చేశారు. మెనూ చార్ట్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సమావేశమై ఏయే కళాశాలల్లో చదువుతున్నారు, ఏయే ప్రాంతాలకు చెందినవారు, కళాశాలలకు ఎలా వెళ్తారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. స్టడీ అవర్స్, ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం భోజనం గురించి విద్యార్థులను కలెక్టర్ అడిగారు. వాటర్ సప్లై ఎలా ఉంది, ఫుడ్ కమిటీ ఉందా, కొత్త మెనూ ప్రకారం హాస్టల్ లో సదుపాయాలు అందిస్తున్నారా, ఫ్రూట్స్ ఇస్తున్నారా, ఏవైన సమస్యలు ఉన్నాయా అని విద్యార్థులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ కళాశాలకు వెళ్లి వచ్చిన తరువాత హాస్టల్ వార్డెన్ అనుమతి లేనిదే బయటకు వెళ్లొద్దన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం అన్ని సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ అన్నారు.

## ఆర్ట్స్ కళాశాల అధ్యాపకునికి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఉద్యోగం!

*ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 19 ప్రభాతవార్త :*

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని రసాయన శాస్త్ర విభాగంలో రోజువారి అధ్యాపకునిగా పనిచేస్తున్న డాక్టర్ మోటి రాజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణత సాధించి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఉద్యోగం పొందినట్లు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి తెలిపారు. బుధవారం కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ జ్యోతి మోటే రాజును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యాలయం చరిత్ర విభాగం పూర్వ ఆచార్యులు విజయబాబు, డాక్టర్ మంద శ్రీనివాస్, డాక్టర్ ఉషారాణి, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ శ్రీధర్ కుమార్, డాక్టర్ చందులాల్, డాక్టర్ నాగయ్య డాక్టర్ సంజీవ, డాక్టర్ లక్ష్మీనారాయణ కళాశాల అధ్యాపకులు బోధనేతర సిబ్బంది రాజును అభినందించారు.

## కమలాపూర్ లో మందకృష్ణ మాదిగ చిత్ర పటానికి పాలాభిషేకం

*కమలాపూర్, ప్రభాత వార్త:*

అసెంబ్లీ సమావేశంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టం ఏకగ్రీవంగా ఆమోదం పొందిన సందర్భంగా బుధవారం కమలాపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎంఆర్పిఎస్ కమలాపూర్ మండల అధ్యక్షులు ముత్యాల రమేష్ మాదిగ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ చిత్ర



పటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఎంఆర్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంకిల్ల రాజు హాజరై మాట్లాడుతూ నిన్న జరిగిన అసెంబ్లీ సమావేశంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టం ఏకగ్రీవంగా ఆమోదం పొందడం జరిగిందన్నారు. వర్గీకరణ విజయం మాదిగ అమరులకు అంకితం చేస్తూ 30 సంవత్సరాలుగా ఎన్నో అవరోధాలు, ఎన్నో ఆటంకాలు, ఎన్నో నిర్బంధాలు, ఎన్నో కుట్రలు, కుతంత్రాలు జరిగిన వీటన్నింటిని భరిస్తూ తట్టుకుంటూ ఎదుర్కొంటూ వర్గీకరణ సాధించిన పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ పోరాట ఫలితమే ఈ వర్గీకరణ విజయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు చిలువేరు సంపత్, జిల్లా కార్యదర్శి రవీందర్, ఎంఆర్పిఎస్ మండల ఉపాధ్యక్షుడు రమేష్, మండల ప్రధాన కార్యదర్శి చంద్రమౌళి, మండల కార్యదర్శి రాజ్ కుమార్, ఎంఎస్పి మండల నాయకులు ప్రసాద్, జయరాజ్, సమ్మయ్య, రమేష్, సునీల్, రాజ్ కుమార్, సది తదితరులు పాల్గొన్నాం

## జయన్న ఫౌండేషన్ సేవలు ఆదర్శం

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*

హుజురాబాద్ మండలంలోని 13 ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదివే 244 మంది నిరుపేద బాల, బాలికలకు ఉచితంగా పరీక్ష ప్యాడులు, పెన్నులు ఇవ్వడమే కాకుండా పరీక్షలు రాసే ఏడు రోజులకు గాను రోజుకు ఒక్కటికి 100 రూపాయల చొప్పున 700 రూపాయల ఆర్థిక సహాయం జయన్న ఫౌండేషన్ అధినేతలు, సింగాపూర్ మాజీ సభ్యులు గుడిపాటి సరిత, జైపాల్ రెడ్డి లు ముందుకు వచ్చి ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా బుధవారం హుజురాబాద్ పట్టణంలోని బాలికల పాఠశాలలో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య మాట్లాడుతూ సమాజంలోని బడుగు, బలహీన వర్గాల పిల్లలైనా నిరుపేద ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లల భవిష్యత్తు కోసం జయన్న ఫౌండేషన్ ఆర్థికంగా చేయూతనివ్వడం నిజంగా అభినందనీయమన్నారు. మండలంలోని 244 మంది విద్యార్థులకు గాను 1,70,800 రూపాయలను అందించడం ప్రశంసనీయమని అన్నారు. హుజురాబాద్ ఎంఈఓ భూపతి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే బాల, బాలికలకు పరీక్షల సమయంలో పరీక్షా కేంద్రానికి వెళ్లడానికి రోజు వారి ఖర్చు కోసం రోజుకు వంద రూపాయల చొప్పున ప్రతి ఒక్కరికి 700 రూపాయలు అందించడం నిజంగా గొప్ప విషయమని అన్నారు. కరీంనగర్ అంబేద్కర్ స్టడీ సర్కిల్ డైరెక్టర్ బండ శ్రీనివాస్ మాట్లాడుతూ పేదలకు ఆర్థికంగా చేయూతనివ్వడానికి ముందుకు వచ్చిన జయన్న ఫౌండేషన్ అధినేతలు గుడిపాటి సరిత, జైపాల్ రెడ్డిలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జి. ప్రదీప్ కుమార్, హెచ్ఎం బొరగాల తిరుమల, రామస్వామి, వేల్పుల రత్నం, స్వామి రావు, ఈశ్వర్ రెడ్డి, ఆసియా, ఖైరునిసా, దండ రాజిరెడ్డి, సంజీవయ్య, మారుతి ప్రసాద్, రోజా, రాములు తదితరులు పాల్గొన్నారు.

